
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అన్నమయ్య
ఆదివారం | 20 జులై 2025
పేజీలు 8






P-5
32
Dt: 06.01.2025

From:
Smt. Boga Lakshumma
Sarpanch
New Boyanapally Village
Rajampet Mandal
Annamayya District.

To
The Tahsildhar
Rajampet
Annamayya District.

Sir/Madam,

I, Smt. Boga Lakshumma, W/o. B. Raja, D.No.6/265, New Boyanapally, submit that I am Sarpanch of New Boyanapally, Rajampet Mandal, situated near Annamacharya Institute of Technology and Sciences (AITS), New Boyanapally.

Our village was established 40 years ago in this area. We have a graveyard located at the entrance of AITS College, along with another graveyard for the use of our village. Recently, some anti-social elements from our village lodged a complaint with the Tahsildar, alleging that the graveyard had been occupied by certain individuals. However, I would like to clarify that no one has occupied the graveyard, and it remains intact as it is.

The establishment of AITS College has significantly contributed to the development of our village. It has created numerous employment opportunities for our villagers, led to the establishment of hundreds of PG hostels, and improved infrastructure. The road leading to the college is used not only by the villagers but also by residents of the NGO Colony, employees of the AP electrical substation, and walkers for recreational purposes.

This is for your favour of information.

Thanking you Sir,

Yours faithfully,
SARPANCH
Sarpanch
K. Boyanapalli G.P.
Rajampet Mandal, Annamayya District

Encl: My Aadhar card is herewith enclosed.



# అత్తసొమ్ము అల్లుడు దానం!

## - తాళ్లపాక చెరువు ఆక్రమణలకు బోయినపల్లి సర్పంచ్ మద్దతు

❁ కాలేజోళ్లు తమపై దయ తలచి రోడ్డు వేయించారని, తొలగించొద్దని తహసీల్దారుకు వినతిపత్రాలు

❁ ఇది ఇక్కడి వైఎస్సార్సీపీ వాళ్ల పనేనంటున్న టీడీపీ కార్యకర్తలు


❁ అది తమ ఊరి అభిప్రాయంగా పరిగణించవద్దని కలెక్టరును కోరనున్న గ్రామస్తులు

బోయినపల్లిలో కొందరి వాటం చూస్తే ఒకరి సొమ్ముతో మరొకరు సోకులు చేసుకున్నట్టు, అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్టు, ఇచ్చేవాడుంటే చచ్చేవాడు లేచి వచ్చినట్టు లాంటి సామెతలు గుర్తొస్తున్నాయి. తాళ్లపాక గ్రామస్తుల వైఖరి చూస్తే మెత్తగా ఉన్నోడిని చూస్తే మొత్త బుద్ధవుతాదని, మొహమోటానికిపోతే మొగుడు లేకున్నా కడుపొస్తాదని చెప్పే నానుడులు మెదులుతున్నాయి. అధికారులకు సంబంధించి "క్లారిటీ లేనప్పుడు కన్ఫ్యూజ్ చేయాలి" అనే కొటేషన్లు కబ్జాదారులకు సంబంధించి "ఏమే కోడలా ఎంతకాలం నీ భోగం అంటే ఎంతోకాలం యాడుంటుందిలేమ్మా.. మాయత్త చేను దగ్గర్నుంచి వచ్చేంత వరకే"ననే వ్యంగ్యాస్త్రాలు గుర్తుకొస్తున్నాయి. ఇవన్నీ ఒక్కసారిగా ఎందుకు గుర్తొస్తున్నాయంటే దానిక్కూడా "అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్టు" అనే సామెత చెప్పి సమాధానం చెబితేనే అర్థవంతంగా ఉంటుంది. ఇప్పుడు విషయానికొద్దాం...



**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** రాజంపేట శివార్లలోని అన్నమాచార్య విద్యా సంస్థల వాళ్లు తాళ్లపాక చెరువును కబ్జా చేశారని ఆ ప్రాంతం అంతా కోడై కూస్తోంది. రాజంపేట తహసీల్దారు ఏ సర్వే నెంబర్లో ఎంత కబ్జా చేసి రోడ్డేశారో వివరించి చెబుతూ రెండు నోటీసులు ఇచ్చారు. రోడ్డు తొలగించాలని వీఆర్వోకు, రెవెన్యూ ఇన్స్పెక్టరుకు, అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సబ్ ఇన్స్పెక్టరుకు రెండో నోటీసులో రాతపూర్వక ఆదేశాలి చ్చారు. ఇలాంటి సమయంలో అలాంటి రోడ్డును ఎనకేసుకు రావడం కోసం బోయినపల్లె సర్పంచుతోపాటు ఆమె భర్త, మరో ఐదుగురు లేనిపోని అబద్ధాలతో తహసీల్దారుకు అర్జీలు సమర్పించారు. అయినా తాళ్లపాక చెరువు కబ్జాల విషయంలో బోయినపల్లె సర్పంచు కబ్జాదారులకు క్లీన్ చిట్ ఇస్తూ అర్జీలు ఇవ్వడం ఏంటి? తాళ్లపాక సర్పంచు నోరు మెదపకపోవడం ఏంటి? ఇద్దరు సర్పంచుల వైఖరి మారాలని ఇరు గ్రామాల ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. బోయినపల్లె టీడీపీ కార్యకర్తలైతే చెరువు కబ్జాలను వెనకేసుకొస్తున్నది కబ్జాదారుల పాలేర్లుగా నడుచుకుంటున్న కొందరు వైఎస్సార్సీపీ వాళ్లేనని, మిగతా ఊరంతా కబ్జాలు తొలగించాలనే కోరుకుంటున్నారని చెబుతున్నారు. వాళ్లు సంఘవిద్రోహ శక్తులని అన్నది స్మశానం కోసం పోరాడుతున్న తమనేనని విచారం వ్యక్తం చేస్తున్నారు. కబ్జాదారులకు నిస్సిగ్గుగా కొమ్ము కాస్తున్న వాళ్లు సంఘ విద్రోహ శక్తులవుతారా? ఊరి బాగు కోసం పరితపించేవాళ్లు విద్రోహ శక్తులవుతారా అని ప్రశ్నిస్తున్నారు.

మిగతా 2లో


గౌరవనీయులైన రాజంపేట తహసీల్దార్ గారికి,
కొత్త బోయినపల్లి గ్రామ ప్రజలు వ్రాసుకున్న విన్నపము.
సార్/మేడమ్,
...
కొత్త బోయిన పల్లి గ్రామ ప్రజలు

# గాడి తప్పిన పీలేరు పంచాయతీ

◆ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు,,,

◆ పట్టించుకోని అధికారులు,,

◆ ఆదాయం తప్పని తిప్పలు

**పీలేరు మేజర్ న్యూస్:** నియోజకవర్గంలో కేంద్రమైన పీలేరు పట్టణ పంచాయతీ గత నాలుగు సంవత్సరాలుగా గాడి తప్పింది. 1952లోనే పీలేరులో పంచాయతీ ఏర్పడింది. అప్పటినుండి 2021 వరకు 12 మంది సర్పంచులుగా ఉన్నారు. వారందరూ పంచాయితీని అభివృద్ధి చేశారు. అప్పట్లో గ్రామ జనాభా తక్కువ ఆదాయం కూడా తక్కువగా ఉండేది. ఆదాయాన్నిబట్టి అభివృద్ధి పనులు చేశారు. పంచాయితీలో పనిచేసే వారందరికీ క్రమం తప్పకుండా జీతాలు చెల్లిస్తూ, అధికారులుగానీ పాలకవర్గంగానీ అవినీతికి పాల్పడలేదు. వారిపై ప్రభుత్వం నుండి కానీ ప్రజల నుండిగాని ఎలాంటి ఆరోపణలు రాలేదు. అభివృద్ధి లోనూ ఆదాయంలో నూ ప్రస్తుతం పీలేరు పంచాయతీ తిరుపతి, చిత్తూరు, రాయచోటి ,మదనపల్లి వంటి ప్రాంతాలతో పోటీ పడుతున్నది. అన్ని జాతీయ బ్యాంకులు ప్రభుత్వ కార్యాలయాలు ఇక్కడ ఉన్నాయి. ప్రస్తుతం పంచాయతీ ఆదాయం సుమారు 5 కోట్ల రూపాయలు ఉన్నది. సుమారు 70 మంది కార్మికులు సిబ్బంది ఉన్నారు. 2021 నుండి ఇప్పటివరకు పంచాయతీలో సర్పంచ్ లో పాటు 3 కార్యదర్శులు అవినీతికి పాల్పడ్డారు. సర్పంచ్ డాక్టర్ షేక్ హబిబ్ భాష పంచాయతీ నిధులను సుమారు కోటి రూపాయలు స్వాహా చేశారనే ఆరోపణపై టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు శాసనసభ్యుడు నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు.ఆయన ఫిర్యాదు మేరకు ఆడిట్ అధికారులు పంచాయతీ కార్యాలయానికి వచ్చి



మిగతా 2లో

# సంస్థాగత ఎన్నికలకు పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలి

## - జోన్-4 ఇంచార్జి దీపక్ రెడ్డి,చమర్తి జగన్మోహన్ రాజుల దిశానిర్దేశం

**మదనపల్లె, మేజర్ న్యూస్ :** పట్టణంలోని తిరుపతి రోడ్డు నందు గల తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ మదనపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జోన్-4 ఇంచార్జీ,సీడ్ ఏపీ చైర్మెన్ దీపక్ రెడ్డి,టిడిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, గౌడ కార్పొరేషన్ చైర్మెన్ గురుమూర్తి, సురేష్ రాజు, మల్లికార్జున రెడ్డి,టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ తదితరులు హాజరయ్యారు.ఇందులో భాగంగా నిమ్మనపల్లి, రామసముద్రం మండల నాయకులు,పట్టణ నాయకులు,

మిగతా 2లో





## మురికి కాల్వను పరిశీలించిన వైద్యాధికారి: శేఖర్ రెడ్డి

**సుండుపల్లె మేజర్ న్యూస్:** సుండుపల్లి రాయవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధి లోని మడితాడు గ్రామ పంచాయతీ లోని మడితాడు గ్రామం నందు బస్టాండ్ దగ్గర మురికి కాలువ నీళ్లు సరిగా పారక పోవడం వలన నీరు నిలువ ఉన్నది. తద్వారా మలేరియా, డెంగీ కేసులు వచ్చే అవకాశం ఉంది కావున కాల్వను శుభ్రపరచవలెను. ప్రజలకు డాక్టర్ శేఖర్ రెడ్డి అవగాహనా కల్పిస్తూ దోమ తెరలు వాడాలి, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి. దోమ తేరాలు వాడితే దోమలు కుట్టకుండా జాగ్రత్తగా ఉండొచ్చు అన్నారు . రాత్రి పూట వేపాకు పొగను వేసుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్వో వీరనారాయణ ఏఎన్ఎం శశికళ సిహెచ్ఓ లక్ష్మి ప్రసన్న ఏఎన్ఎంలు ఆశా వర్కులు పాల్గొన్నారు.

## హమాలీ వర్కర్స్ యూనియన్ సీపీఐ శాఖా కార్యదర్శిగా పి.వి రమణ,సహాయ కార్యదర్శిగా మురళి ఎన్నిక





**పీలేరు మేజర్ న్యూస్:** జూలై 27న సీపీఐ పీలేరు నియోజకవర్గ మహాసభ విజయవంతం చేయాలి. బజారు హమాలీ వర్కర్స్ యూనియన్ సీపీఐ శాఖా కార్యదర్శిగా పి.వి.రమణ ,సహాయ కార్యదర్శి మురళి, కోశాధికారిగా దాము ఎన్నికైనట్లు సీపీఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్ వెంకటేష్ తెలిపారు. శనివారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో హమాలీ వర్కర్స్ యూనియన్ సీపీఐ శాఖా మహాసభ జరిగింది. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ దేశంలో పేద ప్రజల పక్షాన కార్మిక, రైతాంగ సమస్యలు పరిష్కారం చేయాలని సీపీఐ పోరాడుతోందని తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు పెంబోమని చెప్పిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై మోయలేని భారాన్ని మోపుతుందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలోనే ప్రజా, కార్మిక, వ్యతిరేకిత కూడకట్టుకున్నదని ఆరోపించారు. పీలేరు పట్టణంలో మదనపల్లి రోడ్డు, చిత్తూరు రోడ్డులో జరుగుతున్న ఫ్లై ఓవర్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. హమాలీ కార్మికులకు ఈయస్ఐ తో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఇళ్ళు లేని హమాలీలకు ఇతర కార్మికులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జూలై 27వ తేదీన పీలేరు నియోజకవర్గ మహాసభలో ప్రజలు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## గాడి తప్పిన పీలేరు పంచాయతీ

**(మొదటి పేజీ తరువాయి)**రికార్డులు తనిఖీ చేసి అవినీతి వాస్తవమేనని తేల్చారు. సర్పంచ్ కారణంగా ముగ్గురు కార్యదర్శులు జేఎల్ఆర్ వరప్రసాద్, రెడ్డి ప్రసాద్ రెడ్డి, షేక్ గఫూర్ సాహెబ్ సస్పెండ్ అయ్యారు. సర్పంచ్ చెక్‌పవర్ రద్దుచేశారు. తరువాత పీలేరు గ్రామపంచాయతీకి రెడ్డి ప్రసాద్ రెడ్డిని మళ్లీ ఇక్కడే జూనియర్ అసిస్టెంట్ గా నియమించారు. తరువాత గురు మోహన్ బదిలీపై ఇక్కడ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. ఇతను సంవత్సరం పాటు కొంతవరకు అభివృద్ధి పనులు చేశారు. ఇంటి పన్నులు కూడా వసూలు చేశారు. అయితే ఆర్ఓబి ప్లాంట్ కార్మికులకు 10 నెలల జీతాలు ఇవ్వలేదు. పంచాయతీలో అభివృద్ధి చేసిన పనులకు గుత్తేదారులకు సుమారు 2 కోట్ల రూపాయలు బకాయిలు పడ్డారు. గురు మోహన్ ను గుత్తేదారులు బకాయిలు విషయమై పదేపదే అడుగుతున్న ఆయన పట్టించుకోలేదు. ప్రస్తుతం పీలేరు పంచాయతీలో నికర నిలువ సుమారు రెండు కోట్ల రూపాయలు ఉన్నట్లు తెలిసింది. రెండు నెలలకు మునుపు గురు మోహన్ బదిలీ అయ్యారు. ఇతని స్థానంలో పీలేరు ఈ ఓ ఆర్ డి గా ఉన్న లతీఫ్ ఖాన్ ను నియమించారు. గత రెండు నెలలుగా లతీఫ్ ఖాన్ పంచాయతీలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయకపోగా ప్రజల నుండి వచ్చే దరఖాస్తులను స్వీకరించుకోవడం లేదు. తాను ఇక్కడ అదనపు బాధ్యతలు తీసుకున్నానే కానీ పూర్తి బాధ్యతలు తీసుకోలేదని అర్జీదారులకు చెబుతున్నాడు . జిల్లా అధికారులు ఇప్పటికైనా స్పందించి పీలేరు కార్యదర్శిగా రెగ్యులర్ కార్యదర్శిని నియమించాలని పీలేరు ప్రజలు కోరుతున్నారు.

## సంస్థాగత ఎన్నికలకు పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలి



**(మొదటి పేజీ తరువాయి)**కార్యకర్తలకు పలు సూచనలు,సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్థాగత ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. అందులో భాగంగానే కమిటీల ఎంపిక ప్రక్రియ జరుగుతోందన్నారు. తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారిని గుర్తించి కమిటీలలో వారికి చోటు కల్పిస్తున్నామన్నారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమని వారు పేర్కొన్నారు. చిన్నచిన్న విభేదాలను పక్కన పెట్టి కలిసికట్టుగా పనిచేయాలని,తద్వారా 2024 శాసనసభ ఎన్నికల ఫలితాలు పునరావృతం కావాలని సూచించారు. అదేవిధంగా కూటమిలో భాగస్వామ్య పార్టీలైన బిజెపి,జనసేన నాయకులను కలుపుకొని



పోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్,మోడెం సిద్ధప్ప,టిడిపి పట్టణ అధ్యక్షుడు జోలపాళ్యం భవాని ప్రసాద్,రాటకొండ మధుబాబు,సర్పంచ్ ప్రభాకర్,శ్రీరామ సహదేవ నాయుడు,సూదిల్ల సుధాకర్,పోతబోలు వెంకటేష్, సోమశేఖర్ నాయుడు,బాలు స్వామి,సికిందర్,ఆర్.ఆర్. వీధి బాబా తదితరులు పాల్గొన్నారు.




# అత్త సొమ్ము అల్లుడు దానం !

**(మొదటి పేజీ తరువాయి)**

**ఆ అర్జీలో అబద్ధాలేంటో, నిజాలేంటో చూద్దాం!**

**1)** కొన్ని పత్రికలు తప్పుడు వార్తలు రాశాయంట. సర్వే నెంబర్లు, విలేజ్ మ్యాపులు, ఇస్రో భువన్ మ్యాపులూ పెట్టి వార్తలు రాస్తే తప్పుడు కథనాలని ఎలా అంటారు?. తప్పుడు కథనాలైతే కబ్జాదారులు పరువునష్టం దావాలు ఎందుకు వేయలేదు. తహసీల్దారు కూడా కబ్జాలు ధృవీకరిస్తూ కబ్జాదారులకే నోటీసులు ఇచ్చారు కదా! వాళ్లు వివరణ ఇచ్చాక కూడా సంతృప్తి చెందకుండా రోడ్డు తొలగింపు ఆదేశాలు కూడా ఇచ్చారు కదా! వీటిపై హైకోర్టుకెళ్లిన కబ్జాదారులు మధ్యలోనే తమ కేసును ఎందుకు వెనక్కి తీసుకున్నారు.

**2)** బోయినపల్లె పుట్టకముందే అంటే 40 ఏళ్లకు ముందే చెరువులో రోడ్డు ఉండేదంట. లి 40 ఏళ్ల క్రితం ఏ అవసరం కోసం చెరువులో రోడ్డు ఉండింది. ముంపు బాధితులు తమ గ్రామాలు మునకకు గురికాకముందు ఈ చెరువులోకి కార్లలో వచ్చి చేపలు పట్టుకోవడానికి అనుకూలంగా రోడ్డు ఉండిందా?

**3)** ఆ రోడ్డు గుంతలు మిట్టలుగా ఉంటే బాగు చేయాలని ఎన్నిసార్లు కోరినా ప్రభుత్వాలు పట్టించుకోలేదంట.
లి అసలు చెరువులోకి రోడ్డు ఎందుకు? ఎవరోకరు చనిపోయినప్పుడు అంత్యక్రియలకు వెళ్లేవాళ్లకు గుంతలు మిట్టలు అడ్డమొస్తాయా? అసలు మీ స్మశానమే చెరువులో ఉందని, దానివల్ల చెరువు స్వరూపం దెబ్బతినదు కాబట్టి మీకు ఆ అవకాశం ఇచ్చారని మీకు తెలుసా?

**4)** ప్రభుత్వాలు పట్టించుకోలేదని మీరైనా మాకు సాయం చేయండని వీళ్లు కాలేజోళ్లను ప్రాధేయపడితే పోనీలే పాపమని వాళ్ల సొంత డబ్బులతో దాదాపు అర కిలోమీటరు పొడవునా నాలుగు వరుసల సిమెంట్ రోడ్డు వేయించారంట. సబ్ స్టేషన్ సిబ్బంది, ఎన్జీవో కాలనీవాసులు, బ్యాంకు ఉద్యోగులు, ఏపీఐఐసీ వాళ్లు, వివిధ హాస్టళ్ల వారు, బోయినపల్లి వాళ్లు అందరూ ఈ రోడ్డు మీదే వెళ్తున్నారు కదా అని కాలేజోళ్లు కూడా అదే దారిలో వెళ్తున్నారంట. వాళ్లు వెళ్లడం పట్ల వీళ్లకు ఎలాంటి అభ్యంతరమూ లేదంట.

నిన్నమొన్నటి వరకూ మీ ఊరోళ్లు చనిపోతే పూడ్చుకోవడానికో, కాల్చుకోవడానికో స్మశానానికి కూడా శవాలను ఆ దారిలో పోనీయకుండా అడ్డుపడితే ఎంతమంది ఎన్నిసార్లు రోధించారో చూసి కూడా ఇలా చెప్పారంటే మీలో చిటికెడంతైనా చీమూనెత్తురు ఉందా? సబ్ స్టేషన్ ఎక్కడుంది? చెరువులో ఉంది. ఏపీఐఐసీ ఎక్కడుంది? అది ఒక బోగస్ భాగోతం. బ్యాంకు ఎక్కడుంది? హైవే ఆనుకుని ఉంది. ఎన్జీవో కాలనీ ఎక్కడుంది? చెరువులో ఉందా? మెయిన్ రోడ్డు పక్కనే ఉంది. కాలనీ అంటూ ఏర్పాటు చేసినోళ్లు దానికి రోడ్డు ఏర్పాటు చేసి ఉండరా? వాళ్ల కోసం చెరువులో రోడ్డు ఉండాలా?

**5)** బోయినపల్లె వాళ్ల కోరిక మేరకు రోడ్డుకు ఆ పక్కా, ఈ పక్కా చెట్లు కూడా నాటించారంట.

మరి పచ్చదనం పెంచుతామని చెప్పి పెద్ద ఎత్తున పలుకుబడి పెట్టి మరీ కలెక్టర్ వద్ద పర్మిషన్ తెచ్చుకుని చెట్లు నాటామని కబ్జాదారులు అప్పట్లో ఎందుకు చెప్పారు. చెరువులో చేపలు పెంచుతారుగానీ చెట్లు పెంచడం ఏంటని అప్పట్లో సోషల్ మీడియాలో సైటైర్లు కూడా వచ్చాయి.

**6)** చెరువులో ఎలాంటి ఆక్రమణలూ జరగలేదంట. చెరువుకు సంబంధించిన 1080 సర్వే నెంబరులో 72 సెంట్లు, 1082లో 76 సెంట్లు ఆక్రమించి రోడ్డు వేశారని కదా తహసీల్దారు దానిని తొలగించడానికి 2024 డిసెంబరులో ఒక నోటీసు, 2025 జనవరిలో మరో నోటీసు ఇచ్చారు. చెరువులో ఎలాంటి కబ్జాలు లేనిదే ఐదు రాష్ట్రాలకు కలిపి మద్రాసులో ఉన్న ఒకే ఒక జాతీయ హరిత ట్రిబ్యునలుకు కేసు పోతుందా?, కబ్జాలు లేకుంటే కబ్జాలు లేవని సులభంగా చెప్పే అవకాశం ఉన్నా కబ్జాలు తొలగించామని కలెక్టరు అంతటోడు పీజీఆర్ఎస్ కు ఎందుకు తప్పుడు రిపోర్టు ఇస్తాడు.

**7)** బోయినపల్లిలోని సంఘ విద్రోహక శక్తులు కుట్ర పన్ని కబ్జా ఫిర్యాదులు చేశారంట. బోయినపల్లిలో సంఘం విద్రోహక శక్తులుంటే సర్పంచుగా వాళ్లను పోలీసులకు పట్టించి అవార్డు తీసుకోకుండా ఎందుకు జాప్యం చేస్తున్నారు. ఇప్పటికైనా వెంటనే ఆ పని చేయండి. అందరూ హర్షిస్తారు.

**8)**పాపం గ్రామస్థుల పెట్టుకున్న అర్జీ , దానిపై ఉన్నతాధికారులు తీసుకున్న చర్యలు కూడా సదర సర్పంచ్ కు కంటికి కానరావడం లేదంటే ఎంతగా ప్రజలంటే లెక్కలేధో ఇట్టే అర్థమవుతుంది. మరి అర్జీలు పెడుతున్న గ్రామస్తులను, అండగా ఉంటున్న పత్రికలను కూడా విమర్శిస్తున్నారు అంటే మరి సర్పంచ్ కి వెనుక ఎవరున్నారో ఏమిటో,,

## ప్రకటన

**అన్నమయ్య జిల్లా రామాపురం మండలం రాచపల్లి గ్రామం మంగళ పల్లి లో వెలిసిన శ్రీ కోదండ రామాలయ దేవాలయమును దేవాదాయ చట్టం 30/87 ప్రకారము రిజిస్ట్రేషన్ మరియు పబ్లికేషన్ చేయుటకు ఏవైనా అభ్యంతరాలు ఉన్న ఎడల ఈ ప్రకటన వెలువడిన ఏడు రోజులు లోపు రాయచోటిలోని అన్నమయ్య జిల్లా దేవదాయ అధికారి గారికి తెలియజేయగలరని దేవాదాయ ఇన్స్పెక్టర్ పి శివయ్య ఒక ప్రకటనలో తెలిపారు.**

# ప్లాస్టిక్ వాడకం పై ప్రజలు అవగాహన పెంపొందించుకోవాలి



**కలకడ,మేజర్ న్యూస్ :** స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమము లో భాగముగా కలకడ మండలము కు సంబంధించి అన్ని గ్రామ పంచాయతీలలో ఎస్ ఏ ఎస్ ఏ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా కలకడ గ్రామ పంచాయతీ నందు మండల స్పెషల్ ఆఫీసర్ ఈ ఈ దయాకర్ రెడ్డి , ఎంఈఓ మునీంద్రా నాయక్, డిప్యూటీ ఎంపిడిఓ ప్రతాప్ రెడ్డి , మెడికల్ ఆఫీసర్, ఏపీయం పురుషోత్తం రెడ్డి, గ్రామ సర్పంచ్ , పంచాయతీ కార్యదర్శులు శైలజ, దేవేంద్ర, నందినీ ,టీచర్స్, స్కూలు విద్యార్థులు, సంఘమిత్ర లీడర్స్ , మహిళలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్ లు, మరియు ప్రజా ప్రతినిధులు, టీడీపీ లీడర్స్, మరియు సచివాలయం ఉద్యోగులతో కలిపి ర్యాలీ నిర్వహించడం జరిగింది. అలాగే కలకడ గ్రామ పంచాయతీ ప్రధాన బస్ స్టాండ్ సర్కిల్ నందు అందరూ పబ్లిక్ తో కలిపి మానవహారం గా ఏర్పాటు అయ్యి ప్రతిజ్ఞ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ ను బ్యాన్ చేయాలని, సింగల్ యూస్ ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలు, పర్యావరణం కు, జీవజాలం కు కలిగే అనర్థాలు తెలుపడం జరిగింది. షాప్స్ యజమానులకు ప్లాస్టిక్ వాడకము గురించి అవగాహన కార్యక్రమాలు చేయడము జరిగింది. అందరూ ప్రజలకు ప్లాస్టిక్ నిషేధము పై పిలుపునివ్వడం జరిగింది. పతిరోజు ఇంటిటి చెత్త సేకరణ కార్యక్రమము లో పాల్గొంటున్నగ్రీన్అంబాసిడర్ లకు సన్మానించడం జరిగింది. అలాగే మండలము లోని అన్ని గ్రామ పంచాయతీ ల యందు అందరూ పంచాయితీ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులతో, సంఘమిత్ర మహిళలు, టీడీపీ ఇంచార్జి లు, ప్రజలు,సచివాలయంసిబ్బందితోపైనతెలిపిన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.

# జంగాల శివరాంని సన్మానించిన బి.కొత్తకోట జనసేన నాయకులు



**బి.కొత్తకోట, మేజర్ న్యూస్ :** మదనపల్లె వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మనుగా జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లాల ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం ఎంపికైన సంగతి విధితమే.ఈ నేపథ్యంలో తంబళ్లపల్లి నియోజకవర్గం,బి.కొత్తకోట జనసేన పార్టీ నాయకులు రాయలసీమ జనసేన పార్టీ కో-కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి, జనసేన పార్టీ రాష్ట్ర చేనేత ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్రల సమక్షంలో మర్యాదపూర్వకంగా కలిసి జంగాల శివరాంని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మదనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి జనసేనకు కేటాయించడం శుభ పరిణామమన్నారు.జంగాల శివరాం రాయల్ ఈ పదవికి వన్నె తీసుకొస్తారన్నారు.భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి నాదెండ్ల మనోహర్ మరియు జనసేన నాయకులకు



కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్స్ కమిటీ మెంబర్ పూల శ్రీనివాసులు,బి.కొత్తకోట మండల ప్రధాన కార్యదర్శి బీరంగి ప్రసాద్,మండల ఉపాధ్యక్షులు మనోహర్ రాయల్,కాశిపల్లి నాగేంద్ర,బద్దిపల్లి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# హెల్పింగ్ మైండ్స్ సేవలు ఎంతో స్ఫూర్తిదాయకం

- ధాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ స్వాతి చక్రపాణి ప్రశంస - ఆనంద నిలయంలో ఘనసన్మానం



**మదనపల్లె,మేజర్న్యూస్ :** స్థానిక మదనపల్లి బికేపల్లిలో ఉన్నటువంటి ధాత్రి ఫౌండేషన్ ఆనందం నిలయం నిర్వాహకుల ఆహ్వానం మేరకు మదనపల్లి ముఖ్య కేంద్రంగా హెల్పింగ్ మైండ్స్ గత 13 సంవత్సరాలుగా నిర్విరామ సేవలు అందిస్తూ కరోనా విపత్కర పరిస్థితుల్లో కరోనా మృతదేహాల అంతక్రియలు,ఫుడ్ బ్యాంక్ సేవలు,సానిటరీ ప్యాడ్ బ్యాంక్ సేవలు,ఉచిత బాడీ ఫ్రీజర్ బాక్స్ సేవలు ,రక్తదాన శిబిరాలు ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలు అందిస్తున్నటువంటి హెల్పింగ్ మైండ్స్ బృందాన్ని అభినందిస్తూ హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ ను దుశ్శాలువ కప్పి మెమెంటో అందించి ధాత్రి ఫౌండేషన్ నిర్వాహకురాలు డాక్టర్ స్వాతి మరియు చక్రపాణి ఘనంగా సన్మానించారు.ఆనంద నిలయంలోని వృద్ధుల యోగక్షేమాలు అడిగి తమ సంస్థ ద్వారా కూడా ఆనంద నిలయానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని,మరింత దాతలు కూడా ముందుకు రావాలని,వృద్ధులను చేరదీసి సేవలో అందిస్తున్నటు వంటి డాక్టర్ స్వాతిని హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం డాక్టర్ స్వాతి మాట్లాడుతూ 25 మంది వయస్సు మీరిన వృద్ధులను చేరదీసి తమ ఆనంద నిలయంలో ఆశ్రయంతో పాటు,భోజన సదుపాయం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిద్దాం..

ప్రధాన ఉపాధ్యాయులు దుగ్గరాజు

**చిట్వేలి ,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం,ప్రభుత్వ కార్యాలయాల యందు “స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర” కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. దానిని పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చిట్వేల్,నందు“ప్లాస్టిక్‌వాడకానికిస్వస్తి పలుకుదాం” అనే నినాదంతో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. మానవులు నేడు విచక్షణారహితంగా ప్లాస్టిక్‌ని వాడడం వలన పర్యావరణం సమతుల్యం దెబ్బతింటుందని ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని చిట్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. దుర్గ రాజు అన్నారు.తెలుగు ఉపాధ్యాయురాలు బి.విజయలక్ష్మి, విద్యార్థులకు ఒక చిన్న కృత్యం ద్వారా ప్లాస్టిక్ మరియు పేపర్ యొక్క జీవిత కాలం గురించి వాటి నష్టాల గురించి చక్కగా ప్రదర్శించడం జరిగింది. అలాగే జీవశాస్త్ర ఉపాధ్యాయులు ఎ.కళావతి, టి.సుహాసిని ఎ.శివన్నారాయణ



లు విద్యార్థులచే పర్యావరణాన్ని ప్లాస్టిక్ భూతం నుంచి ఎలా కాపాడాలో నినాదాల ద్వారా ప్రజలలో అవగాహన కల్పించడానికి ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఆతరువాత విద్యార్థులచే ప్లాస్టిక్ వాడకాన్ని ఎందుకు తగ్గించాలో, ఎలాంటి వస్తువులు ఉపయోగించాలో , ప్లాస్టిక్ ని విరివిగా ఉపయోగించడం వలనసంభవించేదుష్పరిణామాలగురించి వివరించడం జరిగింది.ప్లాస్టిక్ వస్తువులకు ప్రత్యామ్నాయంగాఆరోగ్యకరమైన జీవితం కోసం ఎలాంటి వస్తువులువాడాలోవిద్యార్థులుచూపించడం జరిగింది. విద్యార్థుల యొక్క ప్రదర్శన వారు చేసిన నినాదాలుప్రజలనుఎంతగానోఆకర్షించాయి.ఈ కార్యక్రమంలోప్రధానోపాధ్యాయులుబి. దుర్గరాజు, జీవ శాస్త్ర ఉపాధ్యాయులులక్ష్మీ కళావతి,సుహాసిని,శివ నారాయణ,చిన్నబాబుమొదలగుఉపాధ్యాయ బృందంతోపాటుఐసిడిఎస్‌సిబ్బందివిద్యార్థులు పాల్గొన్నారు.

# హార్సిలీహిల్స్ లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

- కొగర మోహన్ రెడ్డికి జోన్ చైర్‌పర్సనుగా పదోన్నతి



**బి.కొత్తకోట, మేజర్‌న్యూస్:** తంబళ్లపల్లె నియోజకవర్గం,బి.కొత్తకోట పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ హార్సిలీహిల్స్ నూతన కార్యవర్గాన్ని శని వారం ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సి.వి భానుమూర్తి రెడ్డి (పూర్వ గవర్నర్,పూర్వ మల్టిపుల్ కౌన్సిల్ చైర్‌పర్సన్ - పీఎంసిసి) హాజరై నూతనసభ్యులతోప్రమాణంచేయించారు.అధ్యక్షుడిగాలయన్ పి.ఏం తనయశేఖర్‌రెడ్డి,కార్యదర్శిగాలయన్ వి.హరీష్ కుమార్,కోశాధి కారిగా లయన్ ఈ.మనోజ్ కుమార్ రెడ్డిలను ఎన్నుకున్నారు.లయన్స్ క్లబ్ ఆఫ్ హార్సిలీహిల్స్ అధ్యక్షుడు లయన్ కొగర మోహన్ రెడ్డికి జోన్ చైర్‌పర్సన్ గా పదోన్నతి కల్పించారు.అనంతరం బి.కొత్తకోటలోని ఆదిత్య డిగ్రీ కళాశాల ఆవరణంలోమొక్కలునాటేకార్యక్రమంచేపట్టారు.ఈసందర్భంగా భానుమూర్తి రెడ్డి మాట్లాడుతూ ఇకపై లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలనువిస్తృతంగాచేపడతామన్నారు.మొక్కలునాటే కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు,షుగర్‌పరీక్షశిబిరాలు,కంటి పరీక్షలు,విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లకు ప్రాధాన్యంఇవ్వాలని నూతన కార్యవర్గానికి సూచించారు.ఈ కార్యక్రమంలో పి.ఎం రాజశేఖర్ రెడ్డి,ఎన్.కృష్ణారెడ్డి,జి.రామచంద్రా రెడ్డి పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ సమాజానికి పెనుముప్పు

ఎంపీడీవో భానుమూర్తి రావు




**కలికిరి మేజర్‌న్యూస్:** ప్లాస్టిక్ వాడకం సమాజానికి పెనుముప్పు అని ఎంపీడీవో భానుమూర్తి రావు సూచించారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ప్లాస్టిక్ నిషేధం పై కలికిరిలో ఎంపీడీవో భానుమూర్తుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడడం వలన ప్రకృతికి మానవ సమాజానికి ముప్పు పొంచి ఉన్నదని, సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నిషేధించాలని పట్టణంలోని షాపుల వారికి అవగాహన కల్పించారు. అనంతరంకలికిరి క్రాస్ రోడ్ లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలికిరిడిప్యూటీఅభివృద్ధిఅధికారిరియాజ్అహ్మద్, ఈ ఒ అశోక్, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


# ప్లాస్టిక్‌ని నిషేదిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండలం రాయవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛభారత్ లో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాలను శుభ్రపరిచారు. అనంతరం పరిసరాలను శుభ్రంగాఉంచుకోవాలనిప్రభుత్వవైద్య సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ప్రధాన వైద్యురాలు డాక్టర్ రుబీనా, డాక్టర్ శేఖర్ రెడ్డిలు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా వ్యతిరేకించాలని తద్వారా వాయువు పర్యావరణ నీరు, భూమి, కాలుష్యాన్ని, నివారించవచ్చని ప్లాస్టిక్ వాడకాని ప్రతి ఒక్కరు నిషేదించాలనితెలియజేశారు.ఈకార్యక్రమంలోఎంపీహెచ్వో వీరనారాయణ, సిహెచ్ఓఎస్‌లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కులు పాల్గొన్నారు.



# 2009లో చంద్రబాబు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను మళ్లీ ప్రవేశపెట్టాలి

**పీలేరు మేజర్ న్యూస్ :** ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు2009నుండి2014 వరకు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధికై పెట్టిన సంక్షేమ పథకాలను మళ్లీ ప్రవేశపెట్టి అమలు చేయాలి. ఇంటి పట్టాలు, రేషన్ కార్డులు ,పెన్షన్లు శివాఈ జమసాగు చేసుకున్న రైతులకు డీకేటి పట్టాలు ఇచ్చారు . రంజాన్ తోఫా, సంక్రాంతి కానుకలను తెల్ల రేషన్ కార్డులు ఉన్నవారికి ఉచితంగా పంపిణీ చేశారు. రంజాన్ తోఫా కింద సంచి తో పాటు గోధుమపిండి సేమియాలు నెయ్యి, చెక్కెరను పంపిణీ చేశారు. సంక్రాంతి కానుక కింద బెల్లం గోధుమపిండి సేమియా నెయ్యి పంపిణీ చేశారు. ప్రతినెల నిత్యావసర సరుకుల కింద బియ్యంతో పాటు కిరోసిన్ , పామోలిన్చక్కెర, గోధుమపిండి పంపిణీ చేశారు.చేనేత కార్మికులకు చేయూతనిచ్చుటకు రేషన్ షాపుల ద్వారా చీర, పంచె ను ఉచితంగా పంపిణీ అంత్యోదయ పథకం కింద ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు 35 కిలోల బియ్యం పంపిణీ చేశారు. ఉపాధి



హామీ పథకంలో భాగంగా గ్రామస్తులు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లకుండా ఉండుటకు పనికి ఆహార పథకాన్ని ప్రారంభించారు. ఈ పథక కింద డబ్బుతో పాటు బియ్యం కూడా పంపిణీ చేయడంతో పేదల ఇండ్లలో గాదెల నిండా బియ్యం ఉండేది. రెండు సంవత్సరాలు వర్షాలు పడకపోవడంతో రైతులు వలస పోకుండా వారి పశువులను కాపాడుకోవడానికి పశు శిబిరాలను ఏర్పాటు చేసి పశువులకు వరిగడ్డి తోపాటు రైతులకు ఉచితంగా వండుకోవడానికి బియ్యం కూడా పంపిణీచేశారు. అప్పట్లోజన్మభూమి కమిటీలను వేశారు వీరి ద్వారానే అన్ని పనులు జరగాలని పెట్టడంతో కమిటీ సభ్యులు వారి ఇష్టానుసారంగా డబ్బులు వసూలు చేశారు . ప్రస్తుతం కూటమి ప్రభుత్వం లో చంద్రబాబు నాయుడు మళ్ళీ ముఖ్యమంత్రి అయ్యారు. ఎన్నికల ప్రచార సభలలో సూపర్ సిక్స్ పథకాలను ప్రవేశపెట్టి సంవత్సర కాలంలోనే 80 శాతం పనులు పూర్తి చేశారు. ఆగస్టు 15వ తేదీ నుండి మహిళలకు ఉచితంగా బస్సులలో ప్రయాణం చేయుటకు అనుమతి ఇవ్వనున్నారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నందున నిధులు కొరత లేదు. దీనికి తోడు సంవత్సరం గడుస్తున్న కొత్త పెన్షన్లు కానీ, ఇంటి నివేశ స్థలాలు గాని మంజూరు చేయలేదు. తల్లికి వందనం మంజూరు చేసినందున ప్రతి గ్రామంలో ప్రతి కుటుంబంలో చంద్రబాబు నాయుడు పై పూర్తి విశ్వాసం నెలకొంది. ఈ పరిస్థితుల దృష్ట్యా గతంలో ఉన్న సంక్షేమ పథకాలన్నీ అమలుచేయాలనిఅన్నమయ్య జిల్లా ప్రాంతవాసులుపత్రికముఖంగా కోరుతున్నారు.

# షెడ్ కూల్చివేత ఘటనపై మదనపల్లి డీఎస్పీ విచారణ





**బి.కొత్తకోట,మేజర్న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం, బి.కొత్తకోట పట్టణంలోని బెంగళూరు రోడ్డులో జూన్ 13 శుక్రవారం రాత్రి రేకులు షెడ్డును కొందరు జెసిబిలతో కూల్చివేసిన సంఘటనపై కేసు నమోదు చేసినట్లు గత నెలలో సీఐ జీవన్ గంగాధర్ నాథ్ బాబు తెలిపారు.స్థానిక ముస్లిం స్మశానవాటిక పక్కన ఉన్న రేకులు షెడ్డులో స్థానికుడైన రఫిక్ అద్దెకు తీసుకొని చికెన్ సెంటరును నిర్వహిస్తున్నారు.వెహికల్ షెడ్యూల్ ఖాళీ చేసే విషయంలో ఇటీవల కాలంలో వివాదం కొనసాగుతోంది.ఈ నేపథ్యంలో పి.టి.యం మండలం మద్దిరెడ్డిగారిపల్లెకు చెందిన చంద్రమోహన్ రెడ్డి,బి.కొత్తకోట పట్టణానికి చెందిన కొందరు ఆస్తి తమదంటూ కొందరు తన అనుచరులతో వచ్చి జెసిబి సాయంతో రాత్రికిరాత్రే రేకుల షెడ్డును పడగొట్టినట్లు బాధితుడు,స్థలం యజమానులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేయడమైనది.ఈ విషయంపై శనివారం మదనపల్లి డి.ఎస్.పి పునఃవిచారణ చేసేందుకు బి.కొత్తకోట పట్టణంలోని కూల్చివేసిన రేకు షెడ్డును మరియు స్థలాన్ని పరిశీలించి చుట్టుపక్కల వారిని విచారించడం జరిగింది.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని,నిందితులపై చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు

# ప్రాణ నష్టం తగ్గాలంటే యువత వేగాన్ని తగ్గించాలి

మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసు నమోదు – చిట్వేలు ఎస్సై నవీన్

**చిట్వేలి, మేజర్న్యూస్ :** ప్రమాదాలను అరికట్టాలంటే యువత వేగాన్ని తగ్గించాలని, అప్పుడే ప్రమాదాలను అరికట్టవచ్చు లేకపోతే ప్రమాదాల బారిన పడి కుటుంబాలు బాధాకరంగా మారుతున్నాయని. మైనర్ లకు వాహనాలు ఇచ్చి, వారు ప్రమాదాల బారిన పడి బాధపడే కన్నా వారికి వాహనం ఇవ్వకుంటే ఆ కుటుంబం సంతోషంగా ఉంటుందని, విచ్చలవిడిగా తల్లిదండ్రులు వాహనాలు ఇస్తే మైనర్ తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయబడతాయని చిట్వేలి ఎస్సై నవీన్ వెల్లడించారు. ఈ సందర్భంగా శనివారం, పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా ఇస్తానుసారంగా తిరిగే వారిపై నిఘా పేట్టామన్నారు. నిబంధనలు పాటిస్తూ ప్రతి వాహనదారుడికి వాహన పత్రాలతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ హెల్మెట్ ధరించడం, కారుకు సీట్ బెల్ట్ పెట్టుకుని కారు నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదు అన్న నిబంధ నలను తెలుసు





కోవాలన్నారు. అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కూడా ఆయన హెచ్చరించారు. పోలీసులు ఫ్రెండ్లీ పోలీసెనని ప్రజలు తెలుసుకోవాల న్నారు. ప్రజల పట్ల పోలీసులు ఎప్పుడు కూడా వ్యతిరేకం కాదని, ప్రజలకు ఫ్రెండ్లీగా ఉంటూ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవలసిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మా విధులు మేము నిర్వ హిస్తామని మాకు సహకరించాలన్నారు. అధిక లోడు వాహనాలపై మనుషులను కూర్చోపెట్టుకొని ప్రమాదాలు జరుగుతు న్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.ఆటోలో ఎంతమందిని కూర్చోబెట్టా లని ఆ నిబంధన మేరకే ఆటో నడపాలని అంతకుమించి పదిమంది 20 మందిని ఆటోలో ఎక్కించి తిరిగితే చట్టపరమైన చర్యలు తప్పమన్నారు. ప్రధాన రహదారి పాత బస్టాండ్ లో ట్రాఫిక్ పై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. అలాగే సాయంత్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వదిలినప్పుడు విద్యార్థినీలకు ఎటువంటి ఇబ్బంది జరగ కుండా బైక్ రేస్ చేస్తూ వచ్చే ఆకతాయిలపై నిఖా పెట్టామన్నారు. అటువంటి వారు కంటపడితే కఠిన చర్యలు ఉంటాయని కూడా హెచ్చరించారు.ఈ సందర్భంగా మండలం లోని21గ్రామ పంచాయతీలోని పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లుసమావేశంలో ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..


# మిట్స్ కళాశాల విద్యార్థుల సేవాభావం

– కూరపర్తి ఆశ్రమానికి నిత్యవసరాలు,విద్యాసామాగ్రి వితరణ



**మదనపల్లె,మేజర్న్యూస్ :** అంగళ్లు సమీపం లోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల)లోని ఎం.సి.ఏ విభాగం వారు మరియు మిట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హెల్పింగ్ హాండ్స్ కార్యక్రమాన్ని మదనపల్లె పట్టణంలోని బసినికొండ వద్దగలకూరపర్తిసాయిచైతన్యస్రవంతి ఎడ్యుకేషనల్ సొసైటీ నందు శుక్రవారం విజయవంతంగా ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్డాక్టర్సి.యువరాజ్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలోభాగంగా ఎం.సి.ఏ మొదటి సంవత్సరంవిద్యార్థులుఒక బృంద ంగా ఏర్పాటై దాదాపు 100 మంది లబ్ధిదా రులకు రైస్ బ్యాగులు,నూనె ప్యాకెట్లు, నోట్బుక్స్ ఇతర అవసరమైన నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు.సమాజ సేవ కార్యక్రమాల్లో మిట్స్ విద్యార్థులు భాగ స్వాములు కావడం ప్రశంసనీయ మన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆర్.మారుతముత్తు, డాక్టర్ జూడ్ మోసెస్ అంటో దేవకాంత్, శ్రీమతి కె.కవిత కార్యక్రమంలోపాల్గొని విద్యార్థులకు మార్గ నిర్దేశనంచేశారు.మొత్తం 50 మంది మొదటి సంవత్సరం ఎం.సి.ఏ విద్యార్థులుఈసేవా కార్యక్రమంలో ఉత్సాహం గా పాల్గొని సమాజంపై విభాగం యొక్క సామాజిక బాధ్యతను ప్రతిబిం బించారు.ఈ కార్యక్రమంలో కూరపర్తి ఆశ్రమనిర్వాహ కులు పద్మనాభ రెడ్డివిద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దీపక్ రెడ్డిని కలిసిన సిద్ధవటం తెలుగు తమ్ముళ్లు



**సిద్ధవటం మేజర్న్యూస్ :** సిద్ధవటం మండలం తెలుగు తమ్ముళ్లు మదనపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు రాయలసీమ జోన్ ఫోర్ ఇంచార్జ్, మరియు సీడప్ ఏపీ చైర్మన్ దీపక్ రెడ్డి ని, రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు, చమర్తి జగన్మోహన్ రాజు, నియోజకవర్గ అబ్జర్వర్ చిట్టిబాబు, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి దొరస్వామి నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసి సాల్వతో సత్కరించి పుష్ప గుచ్చం అందజేసి మండలంలోని పలు విషయాలను దీపక్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి, మండల క్లస్టర్ఇంచార్జ్,దారపునేనిదశరథ రామానాయుడు, మాజీ సర్పంచ్, జంగిటి రాజేంద్ర ప్రసాద్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలిసిన మాజీ ఎమ్మెల్యే జి.శంకర్

– తన కుమారుడి వివాహానికి హాజరు కావాలని ఆహ్వానం

**మదనపల్లె రూరల్,మేజర్న్యూస్ :** తిరుపతి పర్యటనకి విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని తంబళ్లపల్లె నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఇందులో భాగంగా సీఎంకి పుష్పగుచ్చం అందజేసి,శాలువాతో ఘనంగా సత్కరించారు.అదేవిధంగా ఈనెల 30,31వ తేదీల నందు బెంగళూరు నగరంలో జరిగే తన కుమారుడు శ్రీకాంత్ వివాహానికి హాజరు కావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈసందర్భంగాజి.శంకర్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు తనను ఎంతో ఆప్యాయంగాపలకరించారన్నారు.రాజకీయాల్లో తనకు చంద్రబాబు నాయుడు స్ఫూర్తి అని తెలిపారు.అరుదైన రాజకీయ నాయకులలోచంద్రబాబు ఒకరని,హుందాగా వ్యవహరించడం ఆయన నైజమని కొనియాడారు.





# పాఠశాల వసతి గృహాలు అకస్మిక తనిఖీ



### తీరు మార్చుకోకపోతే కఠిన చర్యలు – ఎంపీడీవో హరి నారాయణ

**ములకలచెరువు,మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండలంలోని కస్తూర్బా, బీసీ బాలురు, బాలికలు, గురుకుల, ఆదర్శ పాఠశాల హాస్టల్లో శుక్రవారం రాత్రి మరియు శనివారం ఎంపీడీవో హరి నారాయణ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.కస్తూర్బా హాస్టల్ నిర్వాహకులు నిర్లక్ష్యం, విద్యార్థులకు అరకురా సౌకర్యాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఎంపీడీవో విద్యా విధానంపై విద్యార్థులకు క్లాసు నిర్వహించారు.కస్తూర్బా మరుగుదొడ్లు సక్రమంగాపై లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసి తీరు మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో సిబ్బందిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. డాక్టర్ నెలవారీగా సందర్శించక పోవడం, ఆర్ఓ ప్లాంట్ మరియు వెనుక ప్రాంతాన్ని సరిగ్గా శుభ్రం చేయకపోవడం,పారిశుధ్యం ఆశించిన స్థాయిలో లేదు.నీటి కనెక్షన్ సమస్యల కారణంగా కొత్తగా నిర్మించిన మరుగుదొడ్లులను ఉపయోగించక పోవడం, సెప్టిక్ ట్యాంక్/సీపేజ్ సమస్యలు గుర్తించారు.హాస్టల్ తలుపులు మరియు కొన్ని గదులకు అత్యవసర మరమ్మతులు అవసరం.ఆర్ఓ ప్లాంట్ మరియు పారిశుధ్య మెరుగుదలపై తక్షణ శ్రద్ధ వహించాలి.వైద్య అధికారి క్రమం తప్పకుండా నెలవారీ సందర్శనలు చేయాలి.కొత్తగా నిర్మించిన టాయిలెట్లకు నీటి సరఫరాను అనుసంధానించి వాటిని క్రియాత్మకంగా మార్చాలి.హాస్టల్ తలుపులు మరియు ఇతర దెబ్బతిన్న మౌలిక సదుపాయాలకు అవసరమైన మరమ్మతులు చేయాలి.చాలా కాలంగా గైర్హాజరైన వారి కోసం ప్రత్యేక రిజిస్టర్‌ను నిర్వహించాలి.నమోదులోపెరుగుదలను ప్రోత్సహించండి పరిశుభ్రత విద్యావేత్తలపై నిరంతర దృష్టి సారించేలా చూసు కోవాలి అని కస్తూర్బా సిబ్బందికి ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.ఆదర్శ పాఠశాలకు ప్రహరీ గోడ, రోడ్డు, రాత్రి వేళలో తాగుబోతులతో సమస్యల పై ఉన్నతా ధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.ఎంపీడీఓ వెంటనే స్థానిక ఎస్సై నరసింహుడు కు సమాచారం అందజేసి తాగుబో తులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఆయన వెంట మండల విద్యాశాఖ అధికారిఎన్ వెంకటరమణ, శంకరయ్య పాఠశాల ప్రిన్సిపల్ కవిత మరియు సిబ్బంది ఉన్నారు.

# ప్రతి నెలా 26 నుండి సకాలంలో వృద్ధులకు రేషన్ పంపిణీ చేయాలి



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలో ప్రభుత్వ చౌక దుకాణం డీలర్లు ప్రజలకు సకాలంలో రేషన్ సరుకులను పంపిణీ చేయాలని రైల్వే కోడూరు తహశీల్దార్ అమర్నాథ్ తెలిపారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మండల రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. 26వ తేదీ నుంచి వృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్దకే రేషన్ సరుకులు పంపిణీ చేయాలని రేషన్ డీలర్లు కు తహసిల్దార్ సూచించారు. ఈ కార్యక్రమంలో గోడౌన్ డీటీ రెడ్డి ప్రసాద్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ స్థాయి విద్యార్థులకు ఉన్నత విద్యపై అవగాహన సదస్సు



మాట్లాడుతున్న పాఠశాల చైర్మన్ త్రినాథ్

**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరు మండల లో గల గొబ్బిళ్ల అక్షర స్కూల్ నందు విద్యార్థులకు ఉన్నత చదువులపై అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ఐఐటి విద్యార్థుల తో స్కూల్ పిల్లలకు తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ గొబ్బిళ్ల త్రినాథ్ పత్రిక సమావేశంలో మాట్లాడుతూ నందలూరు మండలం నందు ఇటువంటి కార్యక్రమం నిర్వహించిన మొట్టమొదటి పాఠశాల తమదేనని అన్నారు విద్యార్థులకు అనుగుణంగా అతి తక్కువ ఫీజులు వసూలు చేస్తూ , వారిని ఉన్నత శిఖరాలకు వెళ్లాలని ఉద్దేశంతో మా విద్యాసంస్థ ప్రయత్నిస్తుందని అన్నారు విద్యార్థులు కంఠస్థతో విద్యను అభ్యసించకుండా ప్రయోగాత్మకంగా విద్యను అభ్యసించాలని ఉద్దేశంతో ఐఐటి విద్యార్థుల ద్వారా విషయాన్ని ఎలా అభ్యసించాలా అనే దానిపై దోహదపడుతుందని తెలిపారు.గ్రామాలనుండిజాతీయస్థాయిలో ఎన్. ఎస్. ఐ.సి. సంస్థ నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో ఏ పాఠశాల సాధించనిది అక్షర పబ్లిక్ పాఠశాల సాధించిందని ఆయన అన్నారు. ఐఐటి విద్యార్థి మాట్లాడుతూ కడప అన్నమయ్య జిల్లాలలో ఇటు వంటి కార్యక్రమం మొట్ట మొదటి సారి అక్షర పబ్లిక్‌స్కూల్‌నందలూరునందుమాత్రమే నిర్వహించటం జరిగింది అని, అలాగే ఐ ఐ టి విద్యార్థులు అయినటువంటి మేము ఇక్కడి విద్యార్థులకు అంతర్జాతీయస్థాయిలో విద్యను ఎలా అభ్యసించాలి అని ఒక కరికులం తయారు చేసి విద్యార్థులకు చదివే పద్ధతులు వివరించాము అని అన్నారు. ఈకార్యక్రమంలోగొబ్బిలఅక్షరస్కూల్‌చైర్మన్ త్రినాథ్, ప్రిన్సిపాల్ శ్రీ నాథ్, అకడమిక్ హెడ్ మధురిమ, వరల్డ్ హ్యూమన్ రైట్స్ రాయలసీమ జనరల్ సెక్రటరీ వర ప్రసాద్ ఐఐటి విద్యార్థులు మన్వంత కృష్ణ, గ్రీష్మంత్ రెడ్డి, హ్యూమన్ రిసోర్స్ లక్ష్మి దేవి, అడ్మిన్ ఇంచార్జి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు

# డిజిటల్ వ్యవస్థల రూపకల్పనపై మూడు రోజుల హ్యాండ్స్-ఆన్ వర్క్ షాప్



**రాయచోటి రూరల్, మేజర్‌న్యూస్ :** ఈ ఆధునిక డిజిటల్‌యుగంలో,ఇంజనీరింగ్‌విద్యార్థులు సిద్ధాంత జ్ఞానంతో పాటు ఆచరణాత్మక నైపుణ్యాలను సంపాదించడం చాలా అవసరం. ఈ లక్ష్యంతో, భాస్కర్ ఇంజనీరింగ్ కళాశాల (బిట్స్) లో డిజిటల్ సిస్టమ్ డిజైన్ విత్ సిమ్యులేషన్ టూల్స్ పై ఒక మూడు రోజుల హ్యాండ్స్–ఆన్ వర్క్ షాప్ 2025, జూలై 16, 17, 18 తేదీల్లో నిర్వహించడము జరిగినది.ఈ శిక్షణా కార్యక్రమంలో కళాశాల యొక్క రెండవ సంవత్సరం బి.టెక్ విద్యార్థుల ందరూభాగస్వాములయ్యారు. వారికి మార్గ దర్శకత్వం వహించినది డా జి. నాగ జ్యోతి వీటీ నుండి పీహెచ్డీ పట్టా పొందిన, 20 సంవత్సరాలకు పైగా అనుభవం కలిగిన ప్రొఫెసర్ అయిన ఆమె, ఈ నైపుణ్యవంతమైన విషయంపై విద్యార్థులకు లోతైన జ్ఞానాన్ని, ఆచరణాత్మక అనుభవాన్ని అందించారు.కార్యక్రమం సఫలమయ్యేలా శ్రీమతి విద్యాధరి శ్రీమతి సుమియా సుల్తానా సమన్వయ కర్తలుగాకృషిచేశారు.వారి నిర్వహణ కార్యక్రమాన్ని మరింత సుసంపన్నం చేసింది.కార్యక్రమ ప్రారంభోత్సవాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా ఏసిఎస్ రెడ్డి ,ఛైర్మన్ మన్నూరు భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థు లు ఇలాంటి వర్క్ షాప్ లలో చురుకుగా పాల్గొని సాంకేతిక ప్రావీణ్యం పెంపొందించు కోరారు. ఈ డిజిటల్ యుగంలో మంచి అభివృద్ధి సాధించాలంటే, ప్రాథమిక సూత్రాలపై మంచి పట్టు ఉండటం చాలా అవసరం అనే ముఖ్యమైన సందేశాన్ని ప్రిన్సిపల్ అందించారు. ఏదైనా విజయవంతమైన, స్థిరమైన అభివృద్ధికి ఆధారం దృఢమైన ప్రాథమిక జ్ఞానమేనని వారు తెలియజేశారు.ఈ వర్కుషాప్ విద్యార్థులకు కేవలం సిద్ధాంతపరమైన అవగాహన మాత్రమే కాకుండా, వాటిని సిమ్యులేషన్ సాధనాల ద్వారా పరీక్షించడం వంటి అమూల్యమైన ఆచరణాత్మక అనుభవాన్ని ఇచ్చింది.ఈనైపుణ్యాలుభవిష్యత్తులోవారి అకడమిక్ ప్రాజెక్టులు, పరిశోధన పరిశ్రమలో ఉద్యోగ అవకాశాలకు చాలా ఉపయోగపడతాయి. ముగింపులో, భాస్కర్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఈ మూడు రోజుల హ్యాండ్స్–ఆన్ వర్క్ షాప్ విద్యార్థుల జ్ఞానాన్ని మరింత పెంచడమే కాకుండా, డిజిటల్ సిస్టమ్ డిజైన్ రంగంలో స్వయంగా ప్రయోగాలు చేయడానికి, సిమ్యులేషన్ సాధనాలనునేర్చుకోవడానికిఒకశ్రద్ధాళువైన వేదికగానిలిచింది.డిజిటల్‌టెక్నాలజీలో దృఢమైన ప్రాతిపదికనునెలకొల్పుకోవాలనేలక్ష్యాన్ని సాధించడానికి ఇది ఒక గణనీయమైన అడుగుఅని అన్నారు.

# ప్రజల వద్దకే పరిపాలన ఘనత వైసీపీ దే

### రాజంపేట వైసిపి ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి



**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజల వద్దకే పాలన కోసం ప్రతి గ్రామంలో సచివాలయాలు ఏర్పాటుచేసిన ఘనత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డికే దక్కిందని రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి తెలియజేశారు. రాష్ట్రంలో నాలుగు లక్షల ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని, అలాగే ప్రతి కుటుంబానికి పథకాలలో అమ్మ ఒడి నేడు భారత్ చరిత్రలోనే ఆయన నిలిచిపోయారు అన్నారు. బాబు మోసం మాటలతో ప్రతి ఇంటికి 15000, అలాగే రైతులకు కూడా 20వేల రూపాయలని మోసపూరిత వాగ్దానాలు చేసి పదవిని అలంకరించాడని, ఏప్పటికైనా ప్రజలు మోసపూరిత మాటలకు లొంగరని నాయకులు కార్యకర్తలు జగన్మోహన్ రెడ్డినీ ముఖ్యమంత్రిగా చేసేటందుకు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి. అనుష రెడ్డి.ఒంటిమిట్ట వైఎస్ఆర్సిపి మాజీ గిడ్డగలు శాఖ డైరెక్టర్ మరియు సీనియర్ నాయకుడు వేణుగోపాల్ రెడ్డి. మాజీ వైఎస్ఆర్సిపి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఎరుగం రెడ్డి సుబ్బారెడ్డి. ఒంటిమిట్ట వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు. శివారెడ్డి. ఒంటిమిట్ట వైఎస్ఆర్సిపి యువ నాయకుడు మేకపాటి నందకిషోర్ రెడ్డి. వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ సంచులు వద్దు బట్ట సంచులు ముద్దు



**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ :** శనివారం ఒంటిమిట్ట పంచాయతీలో ప్లాస్టిక్ సంచులువద్దుబట్టసంచులు ముద్దు అనే కార్యక్రమంపై పంచాయతీ కార్యదర్శి సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఒంటిమిట్ట పంచాయతీలో స్వర్ణాంధ్ర స్వచ్ఛందర కార్యక్రమంపై ప్లాస్టిక్ కాలుష్యానికి ముగింపు కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ సంచులు వద్దు బట్ట సంచులు ముద్దు అనే నిదానముతో సింగల్‌యూస్‌ప్లాస్టిక్‌నిషేధించుటకుపురవీధులగుండాతిరుగుతూ దుకాణాలకు గ్రామ ప్రజలకు డెవలప్మెంట్ ఆఫీసర్ మైధిలి, మండల పరిషత్ అభివృద్ధి అధికారిజెట్టిసుజాత,మండలప్రజలకు స్వచ్ఛ్ ఆంధ్ర ప్రతిజ్ఞను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆశ వర్కర్లు పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

# పట్టణ వాసులు సహకరించాలి

### కమిషనర్ జి శ్రీనివాసులు



**రాజంపేట, మేజర్‌న్యూస్:** పట్టణ ప్రజలకు తెలియ జేయడ మేమనగా, ప్రస్తు తం రాజంపేట మున్సిపాలిటీ పరిధిలో పని చేస్తున్న శానిటేషన్ ఉద్యోగులు నిరసనగా (స్ట్రైక్ లో) ఉన్నారు. ఈ కారణంగా పట్టణంలో కచ్చితమైన పారిశుధ్య సేవలు తాత్కాలికంగా నిలిచిపోయిన పరిస్థితి ఏర్పడింది.ఈ నేపథ్యంలో, మున్సిపల్ కమిషనర్ జి. శ్రీని వాసులు రాజంపేట పట్టణ ప్రజ లకు శనివారం ఓ ప్రకటన ద్వారా ముఖ్యమైన విజ్ఞప్తి చేశారు. ప్రజలు తాత్కాలిక అసౌకర్యాన్ని అర్థం చేసుకొని, తమ సహకారాన్ని అందించాలని కోరుతున్నారు. ముఖ్యంగా, చెత్తను రోడ్లపై, బహిరంగ ప్రాంతాల్లో, డ్రైనేజులలో వదలకుండా, తమ వద్ద భద్రంగా నిల్వ ఉంచాలని సూచించారు. అలాగే ఇటువంటి సంక్షోభ సమయంలో ప్రతి పౌరుడు సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని, కలసికట్టుగా పట్టణ పరిశుభ్రతను కాపాడుకోవాలనే దృక్పథంతో ముందుకు రావాలని ఆయన తెలిపారు. సంబంధిత సమస్యను అధికారుల ద్వారా త్వరితగతిన పరిష్కరించే చర్యలు చేపట్టబడుతున్నాయి.ఈ పరిస్థితిని తాత్కాలికంగా భావించి, పట్టణ శుభ్రతను కాపాడేందుకు అందరూ సహకరించాలని మున్సిపల్ కమిషనర్ విజ్ఞప్తి చేస్తున్నారు.

# నర్సరీ నిర్వహణకు లైసెన్స్ తప్పనిసరి

**– జిల్లా ఉద్యాన అధికారిణి సుభాషిణి వెల్లడి**




**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** నర్సరీల నిర్వహణకు లైసెన్సులు తప్పనిసరి అనిజిల్లా ఉద్యాన అధికారిణి,ములకలచెరువు,బి.కొత్తకోట హెచ్.ఓ సుభాషిణి తెలిపారు.శనివారంబి.కొత్తకోటమండలంలోని గ్రామాలనందు కూరగాయలు నర్సరీలను తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సరీ యజమానులు అందరూ నాణ్యమైన,అధిక దిగుబడినిచ్చే కూరగాయల నారును ఉత్పత్తి చేసి విక్రయించాలని సూచించారు.నారు కొన్న ప్రతి రైతుకు రసీదును ఇవ్వాలని సూచించారు.అలాగే నర్సరీ చట్టం 2010 ప్రకారం ప్రతి నర్సరీను రిజిస్ట్రేషన్ చేయించుకుని యజమానులు తప్పనిసరిగా లైసెన్స్ పొందాలని తెలిపారు.ఇందు కొరకు దరఖాస్తు ఫారంతోపాటు 1000 రూపాయలు చలానా చెల్లించి,సంబంధిత ధృవ పత్రాలను ఉద్యాన శాఖ కార్యాలయంలో అందజేయాలని తెలిపారు.అలాగే నర్సరీ లైసెన్స్ గడువు ముగిసిన వారు తిరిగి లైసెన్సులను పునరుద్దించుకోవాలని కోరారు.నర్సరీ చట్టాలను పాటించని యెడల యజమానులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే విత్తనపు కొనుగోలు వివరాలు,నారు విక్రయాల వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయవలసిందిగా తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోదండ రామాలయంలో ప్రత్యేక మండల పూజలు



హోమం నిర్వహిస్తున్న దృశ్యం

**నందలూరు మేజర్‌న్యూస్:** శ్రీ కోదండ రామస్వామి దేవాలయం అరవపల్లె నందు 41 రోజుల ప్రత్యేక మండల పూజ మహోత్సవం , హోమము నవగ్రహ శాంతి మరియు మూలవిరాటునకు అభిషేకము , సంప్రోక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త గంపా సుధాకర్ మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీన కోదండ రామాలయ దేవస్థానము నందు ఉదయం 10 గంటలకు సీతారాముల వారి కళ్యాణోత్సవము అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని, అనంతరం గ్రామోత్సవము , అన్నదాన కార్యక్రమము జరుగును. కావున భక్తాదులు రేపు జరగబోయే కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొనవలసింది కోరుచున్నాము

# పోలీస్ స్టేషనులో రికార్డులు సక్రమంగా నిర్వహించాలి


**– మదనపల్లి డి.ఎస్.పి ఎస్.మహేంద్ర సూచనలు**

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** పోలీస్ స్టేషన్ నందు రికార్డులు సక్రమంగా నిర్వహించాలనిమదనపల్లె డీఎస్పీ మహేంద్ర సూచించారు.శనివారం ఆయన బి.కొత్తకోట పోలీస్ స్టేషన్ నందు పలు రికార్డులు తనిఖీ చేసి పలుకేసులలో పట్టుబడ్డ ద్విచక్ర వాహనం మరియు ఇతర వాహనాలను పరిశీలించి బహిరంగ వేలానికి సిద్ధం చేయమని తెలిపారు.అలాగే పోలీస్ స్టేషన్ నందు ఉన్నబారికేడ్లునిరుపయోగంగా స్టేషన్ నందు ఉంచే బదులు వినియోగంలోకి తీసుకొని వచ్చి రోడ్డు ప్రమాదాలు జరిగే చోట ఏర్పాటు చేయాలన్నారు. మండలంలోశాంతిభద్రతలపరిరక్షణ,నేరాలునియంత్రణకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సిఐ జీవన గంగానాథ్ బాబు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఆదిత్యలో దిగ్విజయంగా ముగిసిన హై-ఇంపాక్ట్ వర్క్‌షాప్

**– హాజరైన ఐ.ఐ.ఎస్.సి ప్రొఫెసర్ డాక్టర్ విరాజ్ కుమార్**




**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పుంగనూరు రోడ్డులోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం జనరేటివ్ ఎఐతో ప్రోగ్రామింగ్ అనే అంశంపై హై-ఇంపాక్ట్ వర్క్‌షాప్‌ను విజయవంతంగా నిర్వహించింది.దీనికి బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్సీ) నుండి ప్రముఖ ప్రొఫెసర్ డాక్టర్ విరాజ్ కుమార్ ముఖ్య రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు.డిజిటల్ కంటెంట్‌తో మనం సంభాషించే విధానాన్ని విప్లవాత్మకంగా మారుస్తున్నవేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతికత అయిన జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ)ని ఆచరణాత్మకంగా పరిచయం చేయడం ద్వారా అధ్యాపకులు మరియు విద్యార్థులను సన్నద్ధం చేయడం ఈ వర్క్‌షాప్ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమానికి కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ ఆర్.రామ మోహన రెడ్డి,అధ్యక్షుడు ఎం.నాగమల్లా రెడ్డి,డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగా రెడ్డి మరియు ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ పెయ్యల రాయుడు హాజరయ్యారు.సీనియర్ అధ్యాపకులు,డీన్‌లు,విభాగాధిపతులు (హెచ్‌ఓడీలు) వివిధ విభాగాల నుండి పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమం అధికారిక ప్రారంభోత్సవంతో ప్రారంభమైంది.ఈ సంద ర్భంగా డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ విద్యా అభ్యాసం పరిశోధనలలో జనరేటివ్ ఎఐని చేర్చ వలసిన కీలకమైన అవసరాన్ని నొక్కి చెప్పారు.జీపీటీ,డల్‌ఇ ఇతర ప్రాథమిక ఎఐ నమూనాలు వంటి సాధనాలు కంటెంట్ సృష్టి,ఆటోమేషన్,విద్య మరియు పరిశ్రమ అనువర్తనాలను ఎలా మారుస్తున్నాయో ఆయన హైలైట్ చేశారు.వర్క్‌షాప్‌కు లోతైన జ్ఞానం మరియు స్పష్టమైన బోధనా విధానాన్ని తీసుకువచ్చిన డాక్టర్ విరాజ్ కుమార్ అందించిన నిపుణుల సెషన్‌లు ఈ రోజు యొక్క ముఖ్యాంశం.నియమ-ఆధారిత వ్యవస్థల నుండి నేటి శక్తివంతమైన జనరేటివ్ నమూనాలకు ఎఐ యొక్క పరిణామాన్ని గుర్తించడం ద్వారా ఆయన ప్రారంభించారు.ట్రాన్స్‌ఫార్మర్లు,భాషా ఎంబెడ్డింగ్‌లు శ్రద్ధ యంత్రాంగాలు వంటి భావనలను ఆచరణాత్మక సారూప్యతలు మరియు ఉదాహరణలతో నిగూఢీకరించారు.నైతిక పరిగణనలకు కూడా తగిన ప్రాముఖ్యత ఇవ్వబడింది.డాక్టర్ విరాజ్ ఎఐ పక్షపాతం,డేటా గోప్యత మరియు డీప్‌ఫేక్ రిస్క్‌లు వంటి అంశాలపై చర్చించారు,పాల్గొనేవారు బాధ్యతాయుతమైన మరియు పారదర్శకమైన ఎఐ పద్ధతులను అవలంబించాలని కోరారు.విద్యార్థులు మరియు అధ్యాపకులు సాధనాలకు మించి ఆలోచించాలని మరియు విద్య,ఉపాధి మరియు నైతికతతో సహా సమాజంపై ఎఐ యొక్క విస్తృత ప్రభావాలతో నిమగ్నమవ్వాలని ఆయన ప్రోత్సహించారు.సెషన్‌ల యొక్క ఇంటరాక్టివ్ స్వభావాన్ని పాల్గొనేవారు ప్రశంసించారు.విద్యా బోధన పరిశోధనలో ఎఐ సాధనాలను స్వీకరించడానికి వర్క్‌షాప్ స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను అందించిందని ఫ్యాకల్టీసభ్యులుగమనించారు. విద్యార్థులుసెషన్‌లు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని ఏఐ-ఆధారిత ప్రాజెక్టులు,ఇంటర్న్‌షిప్‌లువ్యవస్థా పక వెంచర్‌లను అనుసరించడంలో బలమైన ఆసక్తిని వ్యక్తం చేశారు. ముగింపు సెషన్‌లో ప్రిన్సిపాల్ డాక్టర్ పెయ్యల రాయుడు,డాక్టర్ విరాజ్ కుమార్ చేసిన నిర్మాణాత్మక సెషన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు మరియు నిర్వాహక బృందం చేసిన కృషిని ప్రశంసించారు. కరస్పాండెంట్ %ు% కార్యదర్శి శ్రీ ఆర్. రామ మోహన రెడ్డి, అధ్యాపక-విద్యార్థి నిశ్చితార్థం ద్వారా అత్యాధునిక సాంకేతికతలను ప్రోత్సహించాలనే సంస్థ యొక్క దృష్టిని పునరుద్ఘాటించారు. అధ్యక్షుడు శ్రీ ఎం. నాగమల్ల రెడ్డి ఈ చొరవను అభినందించారు మరియు పరిశ్రమ-సంబంధిత అభ్యాసాన్ని ప్రోత్సహించడంలో యాజమాన్యం నుండి పూర్తి మద్దతును వ్యక్తం చేశారు.ఈ వర్క్‌షాప్ ప్రొఫెసర్ మరియు కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్. మహమ్మద్ షఫీ ధన్యవాదాలతో ముగిసింది,ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు యాజమాన్యం,రిసోర్స్ పర్సన్ మరియు పాల్గొన్న వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ వర్క్‌షాప్ ఆదిత్య కాలేజ్ ఆఫ్ఇంజనీరింగ్‌యొక్కనూతన సాంకేతిక పరిజ్ఞానాలలో జ్ఞానాన్ని పెంపొందించడం మరియు ఆవిష్కరణలను పెంపొందించడం అనే లక్ష్యంలో ఒకమైలురాయిగా నిలుస్తుంది.ఇది కొత్త పరిశోధన సహకారాలు,ఏఐ ఆధారిత ప్రాజెక్టులు మరియు పాఠ్యాంశాల్లో పురోగతిని ఉత్ప్రేరకపరుస్తుందని, సాంకేతిక విద్యలో అగ్రగామిగా కళాశాల పాత్రను బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు.

# పశుసంవర్ధక శాఖ సేవలను పాడిరైతులకి చేరువ చేస్తాం

**– పశుసంవర్ధక శాఖ డివిజనల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జి.శ్రీనివాస్ నాయుడు స్పష్టం**



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం పశు సంవర్ధకశాఖద్వారా అందించే అన్ని పథకాలు, సేవలు పాడిరైతులకు అందేలా చూడడమే తమ బాధ్యతని పశు సంవర్ధక శాఖ మదనపల్లి డివిజనల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జి.శ్రీనివాస్ నాయుడు స్పష్టం చేశారు.శనివారం ఆయన మదనపల్లి పశు సంవర్ధక శాఖ ఇంచార్జి డివిజనల్ డిప్యూటీ డైరెక్టరుగా బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాదిలో రెండుసార్లు వ్యాక్సినేషన్‌కార్యక్రమంజరుగుతుంద న్నారు. ముద్దచర్మ (లంపీస్కిన్) వ్యాధికి టీకాలు వేయడం జరుగుతోందని పేర్కొన్నారు.జాతీయ లైవ్ స్టాక్ మిషన్ పథకం ద్వారా రైతులు రాయితీ లో అందించే పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రైతు సేవా కేంద్రాల్లో 75 శాతం సబ్సిడీతో పశుగ్రాసం విత్తనాలు అందిస్తున్నామని,50 శాతం రాయితీతో పశువులు దానా ఇవ్వడంతోపాటు లింగనిర్ధారణవీర్యాన్ని ఉపయోగించి పెయదూడలు మాత్రమే పుట్టే విధంగా ఉన్న అవకాశాన్ని పాడి రైతులు ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రస్తుతంఒక టీకా ఖరీదు రూ.500 ఉందని,దీన్ని రూ.150లకే అందించే ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపామని తెలిపారు.అలాగే అన్ని పశువులు ఆసుపత్రులలో ఈ సేవలు అందుబాటులోకి తీసుకు రావడానికి కృషి చేస్తామని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎస్.రెడ్డి సాహెబ్ కృషి అమోఘం

**– పుట్టినరోజు వేళ కొనియాడిన ఆ పార్టీ నాయకులు – నాయకులు,కార్యకర్తల సమక్షంలో ఘనంగా జన్మదిన వేడుకలు**



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎస్.రెడ్డి సాహెబ్ నిర్విరామ కృషి చేస్తున్నారని ఆ పార్టీ నాయకులు స్పష్టం చేశారు. పట్టణంలోని దొంతి వీధి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం రెడ్డి సాహెబ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి.ఇందులో భాగంగా ఆ పార్టీ నాయకులు,కార్యకర్తలు శాలువా,గజమాలలతో ఆయనను ఘనంగా సత్కరించి,కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు మీనా కుమారిమాట్లాడుతూకాంగ్రెస్‌పార్టీనే తన ఊపిరిగా భావించి పార్టీ అభ్యున్నతి కోసం ఎస్.రెడ్డి సాహెబ్ ఎంతో కృషి చేస్తున్నార న్నారు.పార్టీ కార్యక్రమాలను చురుకుగా నిర్వహిస్తూ అధిష్టానం వద్ద తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు.నిరంతరం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, కార్యకర్తల సంక్షేమం కోసం పనిచేస్తున్న ఎస్.రెడ్డి సాహెబ్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.అనంతరం రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ చిన్నతనం నుండి తనకి కాంగ్రెస్ పార్టీ అంటే అంతులేని అభిమానం అని,ఆ అభిమానమే తనను కాంగ్రెస్ పార్టీకి మరింత చేరువ చేసిందన్నారు.దేశ ప్రజల సంక్షేమం,శ్రేయస్సు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పేర్కొన్నారు.ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ ఏపీలో పటిష్టంగా తయారవుతోందన్నారు.ఇప్పటి నుండే ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసే 2029లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసుకొని మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాన్నినెరవేరుద్దామనిఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగాతనపైఎంతోఅభిమానంతో పుట్టినరోజు వేడుకలకు విచ్చేసి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాని,ఇదే అభిమానం మున్ముందు తనపై కొనసాగాలని కోరుకుంటున్నానన్నారు.ఈ కార్యక్రమంలో మీనా కుమారి,మహమ్మద్ షరీఫ్,ఖాదర్ బాషా,ముబారక్ ఖాన్,మహమ్మద్ రఫీ,ఈశ్వరమ్మ, శరత్‌కుమార్‌రెడ్డి,రవీంద్ర,మహబూబ్ పీర్, నాగరాజ,పాలేటి,మహమ్మద్‌అలీ,బక్షు,ఖాసిం వలి,వసంతమ్మ,సోను,సయ్యద్,సాదిక్,సుహేల్,సాజిద్, యూనుస్, సాయి,చంద్ర,రాజు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాఠశాలల తనిఖీల నివేదికల పై చర్యలు తీసుకోవాలి

అత్యవసర సమస్యలను వెంటనే పరిష్కరించాలి - సంక్షేమ శాఖల అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** సంక్షేమ హాస్టల్లో మరియు పాఠశాలల తనిఖీల నివేదికల పై చర్యలు తీసుకోవాలని సంక్షేమ శాఖల జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదేశించారు. శనివారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా సాంఘిక, వెనుకబడిన తరగతుల, గిరిజన మరియు మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు, అన్ని మండలాల ప్రత్యేక అధికారులతో అన్నమయ్య జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లు మరియు పాఠశాలలలో ఉన్న వసతులు తదితర అంశాల తనిఖీ పైసమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలోని 156 సంక్షేమ హాస్టళ్లను మరియు 2176 సంక్షేమ పాఠశాలలను నియోజక వర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు తనిఖీ చేయాలని ఆదేశించారు. నీటి వసతి, మరుగు దొడ్లు, భోజనం తయారీ విధానం, తదితరాంశాలపై దృష్టి సారించాలన్నారు. ఇప్పటికే తనిఖీ చేసిన హాస్టల్లో మరియు పాఠశాలలపై నివేదికలను సంబంధిత సంక్షేమ శాఖ అధికారులకు అందజేయాలన్నారు. ఇప్పటివరకు అందిన నివేదికల పై తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా అత్యవసర అవసరాలను దృష్టిలో పెట్టుకొని సమస్యలను హాస్టల్లో మరియు పాఠశాలలలోని పరిష్కరించా లన్నారు. కొన్ని హాస్టళ్లు మరియు పాఠశాలలలో ఆర్వో ప్లాంట్లు పనిచేయకపోతే వెంటనే వాటిని పునరుద్ధరించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ స్టూడెంట్ ఫెడరేషన్ నిరసన




**ములకలచెరువు, మేజర్‌న్యూస్:** ములకలచెరువు మండలం ఏఐఎస్ఎఫ్ స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు శనివారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మండల కన్వీనర్ తరుణ్ కుమార్ మాట్లాడుతూ ములకలచెరువు మండలంలో డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలని మండలములో నెలకొన్న విద్యార్థి సమస్యలు ప్రభుత్వం బీసీ హాస్టల్ ఎస్సీ హాస్టల్ జూనియర్ కాలేజీలో ప్రహరీ గోడ నిర్మాణాలు ప్రైవేటు స్కూల్లో ఫీజులు వసూల్ ఇలాంటి సమస్యలన్నీ కో కన్వీనర్ కోప్రభుత్వం పరిష్కరించాలని వలస పోకుండా ఖాళీ ఉన్న పోస్టులు భర్తీ చేసి నిరుద్యోగులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు కాలేజీలు యజమాన్యం పేద విద్యార్థులను చేర్చుకునేటప్పుడు ఒక విధముగా చెప్పి ప్రభుత్వం ఇచ్చే ఫీజు రిబ్రిమెంట్ డబ్బులతో విద్య అందిస్తామని నమ్మబలికి చేరిన తర్వాత బుక్స్ తీసుకొని డ్రెస్ ఫీజు అని ఎగ్జామ్స్ అని విధాల విద్యార్థులను కొంతకాలం గడిచిన తర్వాత విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తూ విద్య పూర్తయిన తర్వాత పూర్తి ఫీజులు చెల్లించాలని విద్యార్థి తల్లిదండ్రులను విద్యార్థులను ఇబ్బందులకు గురిచేసి వేధిస్తున్నారు అలాంటి కాలేజీలపై ప్రభుత్వం వారు చర్యలు తీసుకొని కాలేజీల్లో చదువు పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్ ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ స్టూడెంట్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు

## మున్సిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర, కార్యక్రమం




**రాజంపేట, మేజర్‌న్యూస్:** రాజంపేట పట్టణ పరిధిలో శనివారం మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాసులు ఆధ్వర్యంలో "స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధాన్ని ప్రోత్సహిస్తూ, "ప్లాస్టిక్ వినియోగానికి స్వస్తి పలికి - ప్రకృతిని కాపాడదాం" అనే నినాదంతో ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం నుంచి ఆర్ అండ్ బి బంగ్లా వరకు విస్తరించిన ర్యాలీ నిర్వహించబడింది. ఈ ర్యాలీలో మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాసులు , ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ , మెప్మా సిఎంఎం , మెప్మా మహిళలు, వార్డు సచివా లయ ఉద్యోగులు మరియు స్థానిక ప్రజలు సైతం పెద్దఎత్తున పాల్గొన్నారు. ర్యాలీలో భాగంగా వ్యాపారదారులకు మరియు ప్రజలకు ప్లాస్టిక్ వినియోగాన్ని మానేయాలని, పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతగా గుర్తించాలని సూచనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది సచివాలయం సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మూర్ఛ వ్యాధిగ్రస్తులకు నేడు ప్రత్యేక వైద్యశిబిరం

- వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి వెల్లడి

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** అమ్మచెరువు మిట్ట నందు గల వెలుగు పాఠశాల నందు నేడు అనగా ఆదివారం మూర్ఛ వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ శిబిరం జరుగుతుందన్నారు. విజయవాడజీబీర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ గోపాలం శివన్నారాయణ ఎండీ,డీఎం స్ఫూర్తితో స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఈ ఉచిత వైద్యశిబిరం నిర్వహించబడున న్నారు. ప్రతి 2 నెలలకు ఒకసారి 3వ ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంట గంట వరకు డాక్టర్ పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరుగుతుంద న్నారు. మూర్ఛ వ్యాధితో (ఫిట్స్) ఇబ్బంది పడుతున్న వారు వైద్య శిబిరానికి హాజరై,ఎలాంటి ఫీజు చెల్లించకుండా ఉచితంగా పరీక్ష చేయించుకోవచ్చు. ఈ కార్యక్రమానికి సి.జగదీష్ (రాయదుర్గం),కొండారెడ్డి (పులివెందుల),నరిసిరెడ్డి (కదిరి) తదితర ప్రముఖులు హాజరవుతున్నార న్నారు. అదేవిధంగా మొదటి నెల మందులు ఉచితంగా ఇవ్వబడు నన్నారు. మరిన్ని వివరాలకి 77999 96609,9440556284 అనే మొబైల్ నెంబర్లని సంప్రదించాల న్నారు. ఈ అవకాశాన్ని నియోజ కవర్గం ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



## వాహన దారులు ట్రాఫిక్ నియమాలు పాటించాలి

ఎస్ ఐ మల్లికార్జున రెడ్డి



**నందలూరు మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని శనివారం ఎస్ ఐ మల్లికార్జున రెడ్డి వాహనాల తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహ నదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలి అని తెలియజేశారు. ద్విచక్ర వాహనం హెల్మెట్ , మరియు సంభందించిన పత్రాలు లేకుంటే జరిమాలు విధించడం జరుగును. కార్ లో వెళ్లే వారు సీట్ బెల్ట్ వాడాలి. వాహనాలు నడిపే సమయంలో సెల్ ఫోన్ మాట్లాడరాదు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నందలూరు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకం తగ్గించి... పర్యావరణాన్ని కాపాడుదాం

ప్రజలకు పిలుపునిచ్చిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతినెల మూడో శనివారం ప్లాస్టిక్ వాడకం మంచిది కాదని తెలియజేస్తూ మున్సిపల్ కమిషనర్ ప్రమీల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముఖ్యఅతిథిగాహాజరయ్యారు. పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి ప్లాస్టిక్‌వాడకాన్నినిషేధించాలని,ప్లాస్టిక్ వాడటం వల్ల కలిగే నష్టాలను వివరించారు. అతిగా ప్లాస్టిక్ వినియోగించడం వల్ల పర్యావరణం కాలుష్యంఅవుతుందని,ప్రజలుజబ్బులు బారిన పడే ప్రమాదం ఉందని,ప్లాస్టిక్ ప్రత్యామ్నాయమైన మార్గాలను అనుసరించాలని ఆయన సూచించారు. మాజీ కౌన్సిలర్‌నాదెళ్ల బాబునాయుడు,సంగంహరి,కౌన్సిలర్ గాంధీ,నవీన్ చౌదరి, జెసిబి మధు, ఆర్ఎస్ఎస్ షంషీర్,నాదెళ్ల శివప్రసాద్,రెడ్డిబూ, విజయమ్మ, జాఫరున్నిషా పెద్దఎత్తున తెలుగుదేశం కార్యకర్తలు,సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



## హాస్టల్స్‌ను పరిశీలించిన తహసిల్దార్ అమర్నాథ్

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** స్థానిక మండలంలోని హాస్టల్స్ వసతులపై కోడూరు తాసిల్దార్ అమర్నాథ్, ఎంపీడీవో నాగార్జున క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వంటశాలలును, నాణ్యత తగిన భోజనాలను పరిశీలించారు. ముఖ్యంగా విద్యార్థులుకు సక్రమంగా భోజనాలను అందిస్తున్నారా , పాఠ్యపుస్తకాలను ఇచ్చారా వాటిపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా లోటుపాట్లు ఉంటే తక్షణమే తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా మండలంలో ఉన్న హాస్టల్స్ అన్నిటిని జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు పరిశీలించి సంబంధిత నివేదికలను జిల్లా అధికారులకు అందజేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లక్ష్మీదేవి, ఏ ఎస్ డబ్ల్యూ ఎస్ శ్రీనివాస్ మూర్తి, వార్డెన్ రమణ కుమార్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ప్లాస్టిక్ కాలుష్యం వల్ల భూగర్భ జలాలకు ప్రమాదం ఏర్పడుతోంది

▪ ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా గుడ్డతో తయారుచేసిన బ్యాగులను ప్రజలందరూ వినియోగించాలి ▪ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**రాయచోటి,మేజర్ న్యూస్ :** ప్లాస్టిక్ కాలుష్యం వల్ల భూగర్భ జలాలకు ప్రమాదం ఏర్పడుతోందని, ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా కాటన్ జౌళి బ్యాగులను ప్రజలందరూ వినియోగించాలని స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. శనివారంఉదయంరాయచోటి పట్టణంలోని మునిసిపాలిటీ కార్యాలయం వద్ద ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం అనే ఇతివృత్తాంతంతో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం "స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర"కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా జూలై నెల మూడో శనివారం "ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం" అనే థీమ్తో అన్నమయ్య జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారని పేర్కొన్నారు. ప్లాస్టిక్ కాలుష్యం ముఖ్యంగా ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వ్యర్థాల పట్ల ప్రజల్లో అవగాహన ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల వర్షపు నీరు భూమిలో ఇవ్వడం తగ్గి నీటి కొరత ఏర్పడుతుందన్నారు. దీనివల్ల భూగర్భ జలాలు తగ్గుతాయని భూమి కాలుష్యం జరుగుతుందని అలాగే వాయు కాలుష్యం కూడా ఏర్పడుతుందన్నారు. మన పెద్దలు పూర్వం ఇంటి నుంచి బయటికి వెళ్లేటప్పుడు ఇంటి వద్ద నుండే ఏదైనా బ్యాగు తీసుకు వెళ్లే వారని ఆ పద్ధతిని మనం మళ్లీ అలవర్చుకోవాలన్నారు. వ్యాపారస్తులు ప్లాస్టిక్ వ్యర్థాలపై అవగాహన పెంచుకొని గుడ్డతో తయారుచేసిన బ్యాగులను వినియోగాన్ని పెంచేలా ప్రజలకు తెలియజేయాలన్నారు. మునిసిపల్ సిబ్బంది పంచాయతీ సిబ్బంది అన్ని రకాల చిన్న మరియు పెద్ద వ్యాపారస్తులతో సమావేశాన్ని నిర్వహించుకొని ప్లాస్టిక్ వాడకాన్ని నివారించాలన్నారు. గుడ్డతో తయారు చేసే బ్యాగుల తయారీని మహిళా సంఘాల ద్వారా తయారీని ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకుంటా మన్నారు. జిల్లా కలెక్టరేట్ నుండి గ్రామీణ స్థాయి సచివాలయాల వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ ను నిషేధిస్తున్నట్లుగా పేర్కొన్నారు. అలాగే







పాఠశాలలు కళాశాలలో పిల్లలకు అవగాహన కల్పించి పర్యావరణాన్ని పరిరక్షించే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. అనంతరం రాయచోటి పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం అనే ఇతివృత్తంతో పాఠశాల పిల్లలు, కళాశాల విద్యార్థులు ప్రజలతో కూడిన అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి జండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో చివరిగార్యాలీలోపాల్గొన్నప్రజలు,అధికారులు, విద్యార్థులు, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్‌నిర్మాణంలో అందరం భాగస్వాములం అవుతామని ప్రతిజ్ఞచేశారు. ఈ కార్యక్రమంలో రాయచోటి తాహసిల్దార్ నరసింహ కుమార్, రాయచోటి మునిసిపల్ కమిషనర్ వాసు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది,పాల్గొన్నారు.

## మామిడి రైతుకు అపార నష్టం చెట్లను నరికేస్తున్న రైతు

గిట్టుబాటు ధరలు లేక మామిడి రైతు కుదేలు ▪ 20 సంవత్సరాల మామిడి చెట్టు 300 రూపాయలకు కోత



**చిట్వేలి ,మేజర్ న్యూస్ :** మామిడి రైతుకు గత నాలుగు సంవత్సరాల నుండి అపార నష్టం కలుగుతున్న అలుపెరగని శ్రామికుడిలా నిద్రాహారాలు మాని నీటి వనరులు సమకూర్చుకుంటూ మందులు పిచికారి చేస్తూ వచ్చిన మామిడి కాపును అమ్ముకుందామనుకుండే లోపు గిట్టుబాటు ధర లేక ఆ రైతు అప్పు మీద అప్పు చేస్తూ కుదేలు అవుతున్నాడు. ఈ ఏడాది సుమారు మండల వ్యాప్తంగా 1000 ఎకరాలలో మామిడి చెట్లను నరికేసినట్లు సమాచారం. ఒక్కొక్క మామిడి చెట్టు 20 సంవత్సరాలు వయసుగల చెట్టు కోసేవారికి 300 రూపాయలకు విక్రయించి మామిడి చెట్లను తొలగించే ప్రక్రియ రైతు చేపట్టాడు. వీటన్నిటికీ కారణాలు లేకపోలేదు. ఎన్ని తుఫాను వచ్చినా ఎటువంటి వర్షాకాలం వచ్చిన రైతు మాత్రం ఎక్కడా తగ్గకుండా వ్యవసాయం చేస్తాడు. అందులో ఇబ్బందులు ఎన్ని ఉన్నాయో ఆ రైతన్నకే ఎరుక. నాలుగు సంవత్సరాల నుండి మామిడి రైతును వెంటాడుతున్న గిట్టుబాటు ధర ఒకవైపు కన్నీరుమరోవైపుధరపలుకుతుందన్న ఎదురుచూపు ఇదే రైతు కు మిగిలింది. ఇప్పటికే కూడా ఈ ఏడాది నష్టపోయిన మామిడి రైతులయితే ఏకంగా మామిడి చెట్టే వద్దని చెట్లను తొలగించి వెలిపంటలన్న వేసుకొని అప్పుల ఊబిలో నుండి బయటపడదామని ఆలోచనకు వచ్చారు. 20 సంవత్సరాలు అల్లారు ముద్దుగా పెంచి ఎన్నో ఎరువులు వేసి ఎంతో అప్పులు చేసి 300 రూపాయలకు చెట్టును అమ్మాలంటే ఆ రైతు బాధ ఎలా ఉంటుందో ఆలోచిస్తేనే అర్థమవుతుంది. పూత దశ నుండి పూతకు మందు, మంగు కు మందు, పింద నీలిచ్చేందుకు మందు, రకరకాల వ్యాధులతో మామిడి చెట్టు ఆ రైతుకు కంట కన్నీరు పెట్టిస్తున్న మరోవైపు ప్రకృతి సహకరించక పోయినా ఎన్నో కష్టనష్టాలు పడి దిగుబడిన సాధిస్తే కాస్త దిగుబడి వస్తే ధర పలుకుతుందని ఒక నానుడి కానీ ఈ ఏడాది మాత్రం పూర్తిస్థాయిలో మామిడి రైతును కుదేలు చేసింది. బెనిషా రకం, పులిహోర, పలు రకాల పండ్లు తప్ప తోతాపూరి పూర్తిస్థాయిలో రైతును కుదేలు చేసింది. ప్రస్తుతం కొద్దో గొప్పో నీలం రకం మామిడి 12 రూపాయలు పలుకుతున్నట్టు సమాచారం. ఏది ఏమైనా రాబోవు రోజుల్లో చిట్వేలి మండలంలో మామిడి సాగు కరువు అవుతుందని రైతన్నలే ఆవేదన చెందే పరిస్థితి ఏర్పడింది.



## శ్రీకాంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలసిన నూతన వైస్ ఎంపిపి



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి ని సంబేపల్లె మండల నూతన వైస్ ఎంపిపి శ్రీధర్ రెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. వైస్ ఎంపిపిగా తన నియామకానికి సహకరించి నందుకు గడికోట శ్రీకాంత్ రెడ్డి కి ఆయన ప్రత్యేకకృతజ్ఞతలుతెలిపారు. ఈసందర్భంగాప్రజలకు మరింతగా సేవలందించాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని, నూతన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలంటూ శ్రీధర్ రెడ్డికి శ్రీకాంత్ రెడ్డి సూచిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డి, వైఎస్ఆర్ సిపి జిల్లా ఉపాధ్యక్షుడు పల్లపు రమేష్, వైఎస్ఆర్ సిపి నాయకులు వాసుదేవ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, ద్వారక నాద రెడ్డి, అమర నాద రెడ్డి, యర్రపు రెడ్డి బ్రహ్మానంద రెడ్డి,లక్ష్మీకర్ రెడ్డి, అనీల్ రెడ్డి, వీరయ్య నాయుడు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమం



**రాజంపేట రూరల్ మేజర్‌న్యూస్ :** రాజంపేటమండలంభువనగిరి పల్లి ఆర్చి వద్ద ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో ప్రిన్సిపల్ బాలాజీ ఆధ్వర్యంలో శని వారం గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృక్షో రక్షితరక్షితః వృక్షాలను రక్షించిన ట్లయితే అవిమనం రక్షిస్తాయని స్వచ్ఛ మైన ఆక్సిజన్ ఇస్తాయని అది మన ఆరోగ్యానికి ఎంతో మంచిదన్నారు. భారతదేశంలో పచ్చని పంట పొలాలతో నిండి ఉండాలనితెలిపారు. ఈ కార్యక్రమాన్ని విద్యార్థిని విద్యార్థులతో కలిసి హట్టహాసంగానిర్వహించారు. కార్యక్రమంలో ఏజీఎం రమణయ్య, కోఆర్డి నేటర్ మదన్మోహన్, జగన్ , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం నిర్వహించిన అధికారులు



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువులో శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ప్రతి మూడవ శనివారం పర్యావరణ పరిరక్షణ కోసం నిర్వహించబడుతున్న "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా శనివారం రోజు మండల వ్యాప్తంగా అధికారులు సిబ్బంది కలిసి అధికారుల కార్యాలయాలుపాఠశాలలో పరిసర ప్రాంతాల్లో ఉన్న చెత్త, వ్యర్థాలను తొలగించి పరిసరాలు పరిశుభ్రం చేశారు. గుణపం, పారలు చేతబట్టి పిచ్చి మొక్కలు తొలగించారు. చెట్లకు పాదులు తీసి నీరు పోశారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి విద్యార్థులు మరియు అధికారులు అందరూ కలిసి మూడు రోడ్ల కూడలి వరకు ర్యాలీగా వచ్చి మానవహారంగా ఏర్పడి స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం గురించి అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి హరి నారాయణ, ఎంఈఓ వెంకటరమణ, ఎస్సై నరసింహుడు, ఈ ఓ ఆర్ డి మోహన్ ప్రతాప్, ఏపీవో, ఏపీఎమ్, ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి, మండల స్థాయి అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తే పోరాటం తప్పదు

– రౌండ్ టేబుల్ సమావేశంలో వామపక్ష నాయకుల హెచ్చరిక



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** విద్యుత్ వినియోగదారులకు డిస్కంలు బిగిస్తున్న స్మార్ట్ మీటర్లను వెంటనే తొలగించాలని రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు డిమాండ్ చేశారు. వినియోగదారులపై మోపిన ట్రూఅప్,ఎఫ్‌పిపిసిఎ భారాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.జగన్ ప్రభుత్వ విధానాలనే చంద్రబాబు ప్రభుత్వం కొనసాగిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా వామపక్ష పార్టీలు ఆధ్వర్యాన అదాని స్మార్ట్ మీటర్లు వద్దు–ట్రూఅప్ ఛార్జీలు రద్దు అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం మదనపల్లి పట్టణంలోని ఉపాధ్యాయ భవన్ నందు శనివారం జరిగింది.సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్. నరసిం హులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు మాట్లాడుతూ జగన్ ప్రారంభించిన స్మార్ట్ మీటర్లు,ట్రూఅప్,ఎఫ్‌పిపిసిఎ చార్జీలతోపాటు సెకి ఒప్పందం, అదానికి భూముల అప్పగింత వంటి విధానాలను చంద్రబాబు కూడా కొనసాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.వీరిద్దరి ప్రభుత్వాలకు తేడా లేదని,ప్రధాని నరేంద్రమోడీ చేతిలో ఇద్దరు కీలుబొమ్మగా ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యుత్ భారాల దెబ్బకు విజయ నగరం ,విశాఖ పట్నంలో ఫెర్రో ఎల్లాయిస్ కంపెనీలు మూతపడ్డాయని,గార్మెంట్ ఫ్యాక్టరీలు సంక్షోభంలో ఉన్నాయని తెలిపారు.ఉన్న స్వదేశీ పరిశ్రమలను మూతవేయిస్తూ,విదేశీ కంపెనీలు ద్వారా ఉపాధి పెంచుతామని ప్రభుత్వం ప్రగల్భాలు పలుకుతోందన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం హయాంలో ఆగస్టు 28న జరిగిన విద్యుత్ ఉద్యమ స్ఫూర్తితో మరలా మరో విద్యుత్ పోరాటం నడపాల్సిన పరిస్థితిని చంద్ర బాబు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ప్రతిపక్షంలో స్మార్ట్ మీటర్లను బిగిస్తే పగలకొట్టాలని పిలుపు నిచ్చిన మంత్రి నారా లోకేష్ అధికారంలోకి రాగానే బిగిస్తున్నారని విమర్శించారు.విద్యుత్ భారాలు, స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రజలు,ప్రజా సంఘాలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపు నిచ్చారు.ఆనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి పీఎల్ నరసింహులు మాట్లాడుతూ ప్రజలతో ఓట్లు వేయించుకున్న వైసిపి,టిడిపి ప్రభుత్వాలు భారాలు మోపుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.సెకి ఒప్పందానికి వ్యతిరేకంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణతోపాటు ప్రస్తుత ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కోర్టులో కేసులు వేశారని గుర్తుచేశారు.ఇప్పుడు మాత్రం గమ్మున ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అదానితో జరిగిన సెకి ఒప్పందం ఘోరమని,ఏ రాష్ట్రంలోనూ ఇలా జరగలేదన్నారు.సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం.విశ్వనాథ్,సిపిఐ నాయకులు కృష్ణప్పలు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు,విద్యుత్ సంస్కరణలు రాజ్యాంగ విరుద్ధమని చెప్పారు. పార్లమెంట్‌లో ఆమోదం లేకుండా వీటిని ఎలా అమలు చేస్తారని నిలదీశారు.విద్యుత్ చట్ట సవరణ బిల్లుఅదానికార్యాలయంలో,మూడునల్ల వ్యవసాయ చట్టాల బిల్లు అంబాని కార్యాలయంలో రూపొందించారనివిమర్శించారు.ఆటోయూనియన్ నాయకులు నాగరాజుమాట్లాడుతూ రాష్ట్రంలో మరో బషీర్‌బాగ్ ఉద్యమాన్నితీసుకురావాల్సిన అవసరంఉంద న్నారు.మోడీ,చంద్రబాబు ప్రభు త్వాలు ప్రజలను దగా చేస్తున్నాయని విమ ర్శిం చారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటును వ్యతిరేకిస్తూ నిర్మించబోయే ప్రజాఉద్యమాన్నివాడవాడలాతీసుకెళ్లాలని తెలిపా రు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మురళి, మాధవ్, విద్యార్థి సంఘం నాయకుడు నరసింహా, సిపియం నాయకులు ప్రభాకర్ రెడ్డి,చిన్నికృష్ణ, జయబాబు,అకిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# పీఎం ఉపాధి కల్పన పథకం ద్వారా పాడిరైతులకు రుణాలు

– పశుసంవర్ధక శాఖ ఏడి కె.రోహిణి వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కింద పాడి రైతులకు బ్యాంకుల ద్వారా 35 శాతం రాయితీతో రుణాలు ఇవ్వడం జరిగి తోందని కావున ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మదన పల్లి పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు కె.రోహిణి తెలిపారు. శనివారం తన కార్యాలయంలో ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రస్తుతం ముద్దచర్మ వ్యాధికి టీకాలు వేయడం జరుగుతోందని వెల్లడించారు.మూడు నెలలు వయసుపైన వున్న ప్రతి అవుకు టీకాలు వేయించాలని సూచిం చారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద గడ్డిని పెంచు కోవచ్చునని పేర్కొన్నారు.పాడి రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రజలపై భారాలు వేసే స్మార్ట్ మీటర్లు వద్దు! పాత డిజిటల్ మీటర్లే ముద్దు : సిపిఎం పిలుపు

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** ప్రభుత్వం బలవంతంగా ప్రజల ఇండ్లకు విద్యుత్ స్మార్ట్ మీటర్స్ బిగిస్తోందని,అవి స్మార్ట్ మీటర్లు కావని, విద్యుత్తు చార్జీల పెంపు పేరుతో బిగించే ఆదానికి దోచిపెట్టె స్మార్ట్ మీటర్లని, స్మార్ట్ మీటర్లు వద్దు, పాత డిజిటల్ మీటర్ల ముద్దు,అని సిపిఎం నాయకులు రైల్వే కోడూరులో క్యూఆర్ కోడ్, కరపత్రాలు పంచి ప్రచారం చేశారు. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్. చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ మీటర్ల ఖర్చు, 10 సంవత్సరాల పాటు, కరెంట్ బిల్లులో వేసి వసూలు చేస్తారన్నారు. సెల్ ఫోన్ రీఛార్జ్ మాదిరి, కరెంటు వాడకుండానే అడ్వాన్స్ గా అమౌంట్ పే చేయాలి అన్నారు. సెల్ ఫోన్ రేట్లు లాగా విపరీతంగా చార్జీలు పెంచుకోవచ్చు అన్నారు. వ్యాపార సంస్థలకు ఇప్పటికే బిగించినచోట్ల, వేలాది రూపాయలు, బిల్లులు అధికంగా వస్తున్నాయి అన్నారు. గత వైసిపి ప్రభుత్వం, ట్రూ ఆఫ్ చార్జీ ల పేరుతో 32 వేల కోట్లు 2019 ముందు వాడిన కరెంట్ కి నష్టాల పేరుతో వసూలు చేసారన్నారు. గతంలో ప్రతిపక్షంలో ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు స్మార్ట్ మీటర్లు పగలగొట్టండి, టిడిపి అండగా ఉం టుందని, చెప్పి అధికారంలోకి వస్తానే, అదేవిధంగా, స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారు అన్నారు, ఏడాదిలోకూటమి ప్రభుత్వం, 2700 కోట్లు, రకరకాల పేర్లతో అదనంగా వసూలు చేస్తారన్నారు, తిరిగి నేడు ఇంధనం సర్దుబాటు చార్జీల పేరుతో 850 కోట్లు, వసూలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. శనివారం పంచాయతీ కార్యాలయం ఆవరణంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ ప్రచురించిన స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించే క్యూఆర్ స్కాన్ కోడ్ కరపత్రాలను ప్రజలతో కలసి ఆవిష్కరించారు, విద్యుత్ స్మార్ట్ మీటర్ల ద్వారా పేదల మీద ప్రభుత్వం వేస్తున్న భారాలు,నష్టాలను ప్రజలకు వివరించారు. ప్రజల మీద విద్యుత్ భారాలు వేస్తే 1999లో భషీరా బాగ్ ఉద్యమంతో 10 సంవత్సరాలు పైగా ప్రజలు టిడిపికి అధికారాన్ని దూరం చేసిన సంగతి గుర్తు చేశారు.స్మార్ట్ మీటర్లు ద్వారా సంపద ఒకరి దగ్గరే కేంద్రకరించబడి ఆర్థిక అసమానతలు పెరిగి ఆర్థిక సంక్షోబానికి కారణమవుతాయన్నారు.స్మార్ట్ మీటర్లతో మధ్యలో విద్యుత్ ఆగిపోతే చిన్నపిల్లలు,బాలింతలు, వృద్ధులు,మహిళలు హాస్పిటల్స్,తీవ్ర ఇక్కట్లకు లోనవుతారన్నారు.స్మార్ట్ మీటర్ల వినియోగంతో రైతులు,దళితులతో పాటు కొన్ని వృత్తుల వారు ఉచిత కరెంట్ కోల్పోతారని ఆవేదన చెందారు. ప్రజల నుండి వ్యతిరేకత మొదలు కాకముందే ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల బిగింపు కార్యక్రమాన్ని రద్దు చేసుకోవాలని, ప్రజలు దీని వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు, పి. జాన్ ప్రసాద్,బండారురాజశేఖర్, ఎన్ పెంచలయ్య, లతీఫ్, తదితరులు పాల్గొన్నారు.



# కురవంక పంచాయతీలో ఘనంగా స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర

– హాజరైన సర్పంచ్ పసుపులేటి చలపతి – పంచాయతీ కార్మికులకు దుస్తులు పంపిణీ

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మదనపల్లి రూరల్ మండలం,కురవంక గ్రామపంచాయతీలో శనివారం సర్పంచ్ పసుపులేటి చలపతి ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర– స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.కురవంక గ్రామపంచాయతీ అభివృద్ధి,ప్లాస్టిక్ నివారణ,పరిసరాల పరిశుభ్రత పాటించేలా మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ చలపతి మాట్లాడుతూ మదనపల్లి రూరల్ మండలంలోనే కురవంక గ్రామపంచాయతీని అభివృద్ధి,సంక్షేమం విషయంలో ప్రథమ స్థానంలో నిలిపినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను సకాలంలో అందిస్తున్నట్లు చెప్పారు.తాగునీటి సమస్య లేకుండా ప్రజలకు సకాలంలో నీరు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.ఇంటి,నీటి పన్నులు సకాలంలో చెల్లించి పంచాయతీ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు.ఇందులో భాగంగా ర్యాలీ నిర్వహించి ప్లాస్టిక్ వినియోగంతో జరిగే అనర్ధాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ప్లాస్టిక్ అతి వినియోగం తగ్గించి,పర్యావరణ పరిరక్షణకు కృషి చేద్దామని పిలుపు నిచ్చారు.అనంతరం పంచాయతీ కార్మికులకు సర్పంచ్ చేతుల మీదుగా దుస్తులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మణి కుమార్,ఉప సర్పంచ్ నాగరాజ,వార్డు మెంబర్లు కృష్ణమూర్తి,కుట్టి,ఐటీయూసీ కృష్ణమూర్తి,పంచాయతీ సిబ్బంది,కార్మికులు పాల్గొన్నారు.



